RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 318 పేజీలు - 08 శుక్రవారం 10 అక్టోబర్ 2025

## స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వం

### - మైండ్ అప్లై చేయని నేతలు: రామ్‌చందర్ రావు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** బీసీ రిజర్వేషన్లపై స్టే రావడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమని రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామ్‌చందర్ రావు ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్‌లకు బీజేపీ మద్దతు పలుకుతోందని స్పష్టం చేశారు. బీసీల అంశాని కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ లబ్ది కోసం వాడుకుంటోందని విమర్శించారు. గవర్నర్‌కి పంపిన తర్వాత బిల్లు కోసం 3 నెలల సమయం ఉంది.. ఎందుకు తొందర పడుతునారని సూచించారు. బిల్లు ఆమోదానికి 3 నెలల సమయం ఉండగా ఎందుకు బిల్లు తెచ్చారో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉందని రామ్‌చందర్ రావు నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి బీసీల పట్ల చిత్తశుద్ధి లేదు కాబట్టే.. ఇలాంటి పరిస్థితి వచ్చిందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లను బీజేపీ అడ్డుకుంటుందని మాట్లాడుతారు తప్ప.. కనీసం రిజర్వేషన్ల అంశంపై కాంగ్రెస్ నేతలు మైండ్ అప్లై చేశారా.. అని ఎద్దేవా చేశారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ ఇచ్చిన బాధ్యత మీది. ఆర్డినెన్సు తెచ్చింది మీరు.. బిల్లు తెచ్చింది మీరు.. కానీ బీజేపీనీ అంటునారని రామ్‌చందర్ మండిపడ్డారు. మీరిచ్చిన హామీని మీరు అమలు చేయకుండా బిజెపిపై విమర్శలు ఎలా చేస్తారని అన్నారు.

## సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

- రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసిన బార్ అసోసియేషన్
- సుప్రీంలో ఎంట్రీని నిధిస్తూ ప్రకటన విడుదల


2లో

## ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

- ఇరుదేశాల సంబంధాలు బలోపేతంపై స్టార్టర్ వ్యాఖ్యలు
- భారత్ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతోందని కితాబు


2లో




## రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

- వైద్యారోగ్యశాఖ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు
- వ్యవసాయ శాఖ డైరెక్టర్‌గా మనజీర్ జిలానీ సమూన్
- ఏపీపీఎస్‌సీ సెక్రటరీగా పి.రవి శుభాష్

**తొలి అక్షరం/అమరావతి, అక్టోబర్ 09:** రాష్ట్రంలో భారీగా ఐఏఎస్ అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మొత్తం 31 మంది అధికారులను ప్రభుత్వం బదిలీ చేసింది. మిగతా2లో...

## రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను నిలిపివేత



2లో



## స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

- బిసి రిజర్వేషన్ల జీవో 9పై హైకోర్టు స్టే
- నోటిఫికేషన్ పైనా స్టే విధిస్తూ ఆదేశాలు
- కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి ఆదేశం
- రెండురోజుల పాటు హైకోర్టులో సమగ్ర వాదనలు
- నోటిఫికేషన్ ఇచ్చాక కోర్టులు జోక్యం చేసుకోరాదన్న ఎజి

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలకు తాత్కాలిక బ్రేక్ పడింది.స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల అమలు జీఓ 9పై హైకోర్టు స్టే విధించింది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ పైనా స్టే విధించి షాక్ ఇచ్చింది. ఈ మేరకు బీసీ రిజర్వేషన్లపై విచారణను 4 వారాలపాటు వాయిదా వేసింది. అనంతరం రెండు వారాల్లోపు అన్ని పార్టీలు కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. గురువారం బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండో రోజు వాదనలు జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ వాదనలు విన్న న్యాయస్థానం.. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేలా జారీ చేసిన జీవో 9పై హైకోర్టు స్టే విధించింది. అయితే, జీవో 9 విడుదల అనంతరం హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు బుధవారం పిటిషన్లపై న్యాయస్థానం విచారణ చేపట్టి నేటికి వాయిదా వేసింది. ఇవాళ మరోసారి విచారణ చేపట్టిన ధర్మసనం.. ప్రభుత్వం తరపు వాదనలు విని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూల్ తాత్కాలికంగా నిలిచిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం తరపున సమగ్రమైన మిగతా2లో...

## స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

- నామినేషన్లకు పూర్తి సమయం కేటాయించాలి
- న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీభవన్‌లో కమిటీ
- పిసిసి చీఫ్ తదితరులతో సిఎం రేంవత్



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** స్థానిక సంస్థల ఎన్నికల పక్రియపై అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకు వెళున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. పార్టీ నేతలతో నిర్వహించిన భేటీలో ఆయన మాట్లాడారు. ఇన్‌ఛార్జి మంత్రులు.. ముఖ్య నేతలతో చర్చించి అభ్యర్థులను ఖరారు చేయాలి. నామినేషన్ల పక్రియకు పూర్తిస్థాయిలో సమయం కేటాయించాలి. నామినేషన్ల దరఖాస్తు నమూనా పత్రం క్షేత్రస్థాయికి పంపాలి. రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ఖరారు చేయాలి. వారికి బీ ఫారం ఇవ్వాలి.. నో డ్యూ పత్రాలు ఇప్పించాలి. న్యాయపరమైన అంశాల నివృత్తికి గాంధీ భవన్‌లో సమన్వయ కమిటీ ఉండాలి. టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలి. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా చూడాలి. ఎంపీపీలు, మిగతా2లో...

## రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

- ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసిన రాష్ట్ర ఎన్నికల సంఘం
- మొదటి విడతలో 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు




**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగింది. మొదటి విడత జెడ్పీటీసీ , ఎంపీటీసీ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్‌ను విడుదల చేశారు రిటర్నింగ్ అధికారులు. నేటి నుంచి ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లో రెండు విడతలుగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు జరుగనున్నాయి. మొదటి విడతలో 31 జిల్లాల్లో 58 రెవెన్యూ డివిజన్లు, 292 జెడ్పీటీసీ, 2963 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్‌లను స్వీకరించనున్నారు.నామినేషన్‌లు వేసే అభ్యర్థులు కొంత మేర డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. జెడ్పీటీసీ జనరల్ అభ్యర్థి రూ.5000, రిజర్వేషన్ అభ్యర్థి రూ.2,500 డిపాజిట్ చేయాల్సి ఉండగా.. ఎంపీటీసీ నామినేషన్ దాఖలు చేసే జనరల్ అభ్యర్థి రూ.2,500, రిజర్వేషన్ అభ్యర్థి రూ.1,250 డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. ఈనెల 23న పోలింగ్ జరుగనుండగా... నవంబర్ 11న కౌంటింగ్ జరుగనుంది. తొలి విడతలో సిద్ధిపేట జిల్లాలోని సిద్ధిపేట, హుస్నాబాద్, గజ్వేల్ డివిజన్ పరిధిలోని 15 జెడ్పీటీసీ, 125 ఎంపీటీసీ స్థానాలకు నేటి నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మిగతా2లో...


2లో

## సర్కార్ నడవట్లేదు.. సర్కస్ నడుపుతున్నారు

- బస్‌ఛార్జీల పెంపుతో కుటుంబాలపై భారం
- మహిళలకు ఉచితబస్సు..మగాళ్లపై ఛార్జీల భారం
- బస్ భవన్ వద్ద బిఆర్ఎస్ నేతల ఆందోళన
- ఎండి నాగిరెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చిన కెటిఆర్

## 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

బిఆర్ఎస్, బిజెపిలకు చిత్తశుద్ధి లేదన్న పిసిసి చీఫ్


2లో

## 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

- హైకోర్టు తీర్పు పరిశీలించాక తదుపరి కార్యారణ
- బిఆర్ఎస్, బిజెపిలవి రాజకీయ విమర్శలు
- మండిపడ్డ డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క



**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర రాజకీయాలు వేడెక్కుతున్న వేళ, హైకోర్టు స్టేపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హైకోర్టు తీర్పుపై స్పందించారు. హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపీ అందిన తర్వాత పూర్తి మిగతా2లో...

## రాజకీయ ప్రయోజనాలకోసం పాకులాట

రేవంత్ సర్కార్ చేతకానితనం వెల్లడైంది

బిసి రిజర్వేషన్లపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,అక్టోబర్9:** కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా వాడుకుంటోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. బీసీలకు న్యాయం చేయాలన్న ఆలోచన కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ లేదని ఆరోపించారు. బీసీ రిజర్వేషన్లలో ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెంబర్ 9పై హైకోర్టు స్టే విధించడంపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. రిజర్వేషన్లలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానం దురదృష్టకరమని పేర్కొన్నారు. రేవంత్ సర్కార్ చేతకాని తనం కారణంగానే.. ఈ తీర్పు వెలువడిందని విమర్శించారు. బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వాలన్న విషయంలో రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఆయన ఆరోపించారు. అందుకే ముందగానే ప్లాన్ 'బీ'ని సిద్ధం చేసుకుని ఇవాళ హైకోర్టులో తూతూమంత్రంగా వాదనలు వినిపించిందని కిషన్ రెడ్డి విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే.. సుప్రీంకోర్టు రిజర్వేషన్లపై 50? క్యాప్‌ను నిర్దేశిరచిందని గుర్తు చేశారు. ఈ విషయం తెలిసినా.. రాజ్యాంగపరమైన నిబంధనలపై కనీస అవగాహన లేకుండా రేవంత్ సర్కారు వ్యవహరించిందని పేర్కొన్నారు.

# ముంబైలో బ్రిటన్ ప్రధాని స్టార్మర్కు మోడీ స్వాగతం

**తొలి అక్షరం/ముంబై, అక్టోబర్ 09:** రెండు రోజుల పర్యటనలో భాగంగా బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ భారత్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం ముంబయిలో ప్రధాని మోదీ-స్టార్మర్ భేటీ అయ్యారు. ఈ సమావేశం కోసం రాజ్‌భవన్‌కు వచ్చిన యూకే ప్రధానిని మోదీ స్వాగతించారు. దీనికి సంబంధించిన చిత్రాలను విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఎక్స్ వేదికగా షేర్ చేశారు. రెండు దేశాల మధ్య బలమైన సంబంధాల కోసం కలసికట్టుగా అని రాసుకొచ్చారు. జులైలో భారత్-బ్రిటన్ మధ్య 'స్వేచ్ఛా వాణిజ్యఒప్పందం' (ఎఫ్‌టీఏ) కుదిరిన సంగతి తెలిసిందే. దీంతో ఇరుదేశాల ఉత్పత్తులకు పరస్పర మార్కెట్ ప్రవేశం సులభతరం అవుతుందని అప్పట్లో ఇరుదేశాలు ప్రకటించాయి. ఈ ఒప్పందం నేపథ్యంలోనే 125 మంది ప్రతినిధుల బృందంతో స్టార్మర్ భారత్‌కు వచ్చారు. 2028 నాటికి ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న భారత్‌తో బ్రిటన్ ఒప్పందం.. పురోభివృద్ధికి లాంచ్‌పాడ్‌గా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఐరోపా సమాఖ్య(ఈయూ) నుంచి తాము వైదొలిగిన తర్వాత భారత్‌తో కుదిరిన ఒప్పందం కీలకమైంద న్నారు. బ్రిటన్ ఎగుమతి చేస్తున్న ఉత్పత్తులపై భారత్ సగటు టారిఫ్ 15శాతం నుంచి 3 శాతానికి తగ్గనుం దని యూకే ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ద్వైపాక్షిక బంధాలను మరింత విస్తృతం చేయడంపై తాజాగా మోదీ-స్టార్మర్ చర్చలు జరుపుతున్నారు. ముంబయిలోని రాజ్‌భవన్‌లో ఇరు దేశాధినేతలు సమావేశం జరిపారు. అనంతరం సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్టార్మర్ మాట్లాడుతూ.. భారత ఆర్థిక వ్యవస్థ ఎదుగుదలను ప్రశంసించారు. ఈ ప్రయాణంలో తామూ భాగస్వామిగా ఉండాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.భారత్ ఇటీవలే జపాన్‌ను అధిగమించి నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. 2028 నాటికి మూడో ఆర్థికశక్తిగా ఎదగాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రధాని మోదీ నాయకత్వానికి అభినందనలు. ఇక్కడికొచ్చి ఈ పరిస్థితులు చూస్తుంటే మీరు లక్ష్యాన్ని చేరుకునే దిశగా వేగంగా అడుగులు వేస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఈ ప్రయాణంలో మేమూ భాగం కావాలనుకుంటున్నాం. వికసిత్ భారత్ స్ఫూర్తితో 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్ అవతరిస్తోందన్న నమ్మకం ఉంది' అని కీర్ స్టార్మర్ ప్రశంసించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోందన్న అక్కసుతో ఇటీవల భారత్‌పై ట్రంప్ విరుచుకుపడిన సంగతి తెలిసిందే. రష్యా, భారత్..వాటి డెడ్ ఎకానమీలను మరింత దిగజార్చు కునే అవకాశముందని వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యాఖ్య లకు భారత్ దీటుగా బదులిచ్చింది. తాజాగా యూకే ప్రధాని కూడా ట్రంప్ వ్యాఖ్యలను పరోక్షంగా ఉద్దేశిస్తూ కౌంటర్ ఇచ్చినట్లు తెలుస్తోంది. భారత్-యూకే మధ్య ఖరారైన వాణిజ్య ఒప్పందం గురించి కూడా కీర్ స్టార్మర్ ప్రస్తావించారు. ఇరు దేశాల సంబంధాల్లో ఆ డీల్ ఓ చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. అంతేగాక, నాణ్యమైన ఉన్నత విద్యకు ఈ రోజుల్లో డిమాండ్ పెరుగుతోందని, అందుకే భారత్‌లో మరిన్ని బ్రిటిష్ యూనివర్సిటీలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాంకేతికత, సృజనాత్మకత, కృత్రిమమేధలో భారత్, యూకేల మధ్య పరస్పర సహకారం కొనసాగుతుందని తెలిపారు.

# స్థానిక ఎన్నికల ప్రక్రియకు బ్రేక్

(మొదటి పేజీ తరువాయి)

కౌంటర్‌ను దాఖలు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన తర్వాత.. రెండు వారాల్లోపు కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లకు సూచించింది. హైకోర్టు ఆదేశాలతో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై సందిగ్ధత నెలకొంది. ఈ క్రమంలో బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం రిజర్వేషన్లు ఇస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 9పై హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లపై స్టే ఇచ్చింది. రిజర్వేషన్ల అంశంపై విచారణను ఆరువారాలకు వాయిదా వేసింది. నాలుగు బీసీ రిజర్వేషన్లపై రెండురోజుల పాటు సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మాసనం ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. గురువారమే స్థానిక సంస్థల ఎన్నికల కోసం నోటిఫికేషన్ విలువడింది. నోటిఫికేషన్‌పై సైతం హైకోర్టు స్టే విధించింది. దాంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోనున్నది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు కోసం ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల జీవో నంబర్ 9ని జారీ చేసింది. ఈ జీవోను సవాల్ చేస్తూ బుట్టెంబారి మాధవరెడ్డి, సముద్రాల రమేశ్ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. బీసీ రిజర్వేషన్లకు మద్దతుగా ఆర్ కృష్ణయ్య, వీ హన్మంతరావుతో పాటు పలువురు ఇంప్లీడ్ పిటిషన్లు వేశారు. ఆయా అన్ని పిటిషన్లను సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం బుధవారం విచారణ ప్రారంభించింది. తాజాగా రిజర్వేషన్ల అంశంపై గురువారం సైతం వాదనలు కొనసాగాయి. ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్ వెలువడిందని కోర్టుకు చెప్పారు. కొందరు ఇది నోటిఫికేషన్ కాదంటున్నారని.. అది తప్పని ఏజీ చెప్పారు. నోటిఫికేషన్‌కు సంబంధించిన పత్రులను ఏజీ ధర్మాసనం ఎదుట ఉంచారు. నోటిఫికేషన్ వచ్చాక న్యాయస్థానాల జోక్యం ఉండదని.. నోటిఫికేషన్ వచ్చాక జోక్యం చేయొద్దని సుప్రీంకోర్టు చెప్పిందన్నారు. అయితే, రిజర్వేషన్లు 50శాతానికి మించకూడదని పిటిషనర్లు తెలిపారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు ఈ మేరకు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. రెండువారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని పిటిషనర్లు, ప్రభుత్వానికి నాలుగు వారాలు సమయం ఇచ్చింది. మళ్లీ నాలుగు వారాల తర్వాత రిజర్వేషన్ల అంశంపై విచారణ జరుగనున్నది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో రెండు రోజుల పాటు సుదీర్ఘ వాదనలు జరిగాయి.ప్రభుత్వం తరఫున ఏజీ సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు.

# రాష్ట్రంలో మోగిన స్థానిక సంస్థల ఎన్నికల నగారా

(మొదటి పేజీ తరువాయి)

మండల పరిషత్ కార్యాలయాల్లో జెడ్పీటీసీ నామినేషన్లను స్వీకరించ నుండగా.. ఎంపీటీసీ స్థానాలకు క్లస్టర్ స్థాయిలో నామినేషన్లు స్వీకరించనున్నారు. అలాగే సంగారెడ్డి జిల్లాలో తొలి విడతలో జహీరాబాద్, నారాయణఖేడ్ డివిజన్లలోని 12 జెడ్పీటీసీ, 129 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్లు స్వీకరించనున్నారు అధికారులు. మెదక్ జిల్లాలో మెదక్ డివిజన్ పరిధిలోని 10 జెడ్పీటీసీ, 99 ఎంపీటీసీ స్థానాలకు నామినేషన్ల స్వీకరణ జరుగనుంది. తెలంగాణలో మొదటి విడత జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. మొదటి విడత నోటిఫికేషన్‌ను రిటర్నింగ్ అధికారులు జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. మొదటి విడతలో 292 జడ్పీటీసీ, 2,964 ఎంపీటీసీ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. గత నెల 29న రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. మొత్తం ఐదు దశల్లో ఎలక్షన్స్ నిర్వహించన్నారు. తొలి రెండు దశల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ.. మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు- తొలివిడతలో నామినేషన్ల స్వీకరణ: అక్టోబర్ 9 కాగా, స్వీకరణకు చివరి తేదీ: అక్టోబర్ 11, పరిశీలన: అక్టోబర్ 12, నామినేషన్ల ఉపసంహరణ- అక్టోబర్ 15, ఎన్నికల తేదీ- అక్టోబర్ 23, ఓట్ల లెక్కింపు- నవంబర్ 11గా నిర్ణయించారు. దీంతో తెలంగాణ రాష్ట్రంలో ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైంది. తొలి విడత ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారి నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 11 వరకు అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. తొలి విడతలో 292 జడ్‌పిటిసిలు, 2964 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. తొలి రెండు దశల్లో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, మిగతా మూడు దశల్లో గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎంపిటిసి, జెడ్‌పిటిసిలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహిస్తారు. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తారు. పోలింగ్ పూర్తయిన తర్వాత అదేరోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు. నవంబర్ 11న ఎంపిటిసి, జెడ్‌పిటిసి ఓట్ల లెక్కింపు జరుగనుంది. రాష్ట్రంలో 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహిస్తామని చెప్పారు. 5,749 ఎంపిటిసి, 565 జెడ్‌పిటిసి స్థానాలకు ఎన్నికలు జరుగుతాయన్నారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహిస్తారు.

# సర్కార్ నడవట్లేదు..సర్కస్ నడుపుతున్నారు

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** రాష్ట్రంలో సర్కారు నడపట్లేదు.. సర్కస్ నడుపుతున్నారని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. బస్ భవన్ వద్ద నిరసనలో భాగంగా ఆయన మాట్లాడారు. ఉదయం మా పార్టీ నేతలను గృహ నిర్బంధం చేశారు.. తర్వాత వెళ్లవచ్చన్నారు. ఇక్కడికి వచ్చాక మళ్లీ అరెస్టు చేస్తున్నారు. ఏం చేస్తున్నారో అర్థం కావట్లేదు. ఉచిత బస్సు పథకం పెట్టి ఆర్టీసీని నష్టాల్లోకి నెట్టారు. ఆ నష్టాలను భరించాల్సింది ప్రభుత్వమే. మహిళలకు ఉచిత బస్సు కల్పించి.. పురుషులకు రెట్టింపు వసూళ్లు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంపై టికెట్ ధరల భారం పెరిగింది. ఆర్టీసీ బస్సు పాసుల ధరలు 25 శాతం పెంచారు. మెట్రో నిర్వహిస్తున్న ఎల్ అండ్ టీని తరిమేశారు. మెట్రో, ఆర్టీసీ లేకుండా మొత్తం ప్రైవేటుపరం చేసే కుట్ర జరుగుతోందని కేటీఆర్ అన్నారు. అనంతరం బస్ భవన్‌లో ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డికి భారత రాష్ట్ర సమితి నేతలు వినతిపత్రం అందజేశారు. కేటీఆర్, హరీశ్‌రావు, సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, పద్మారావు తదితరులు వెళ్లారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పెంచిన ఆర్టీసీ బస్సు ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ చలో బస్ భవన్‌కు బీఆర్ఎస్ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో పోలీసులు అప్రమత్తమయ్యారు. ముందస్తు చర్యల్లో భాగంగా పలువురు గులాబీ నేతలను గృహనిర్బంధం చేసారు. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే వివేకానంద గౌడ్, శంభీర్ పూర్ రాజు, సాయిబాబా తదితరులను కూడా గృహనిర్బంధం చేశారు. ఇక మాజీ మంత్రి , మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిని కూడా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. పెంచిన బస్సు చార్జీలను వెంటనే తగ్గించాలని చలో బస్ బవన్ కార్యక్రమానికి బయలుదేరుతున్న సబితా ఇంద్రారెడ్డిని పోలీసులు అడ్డుకొని గృహనిర్బంధం చేశారు. అంతేకాకుండా... బీఆర్ఎస్ బస్ భవన్ పిలుపు నేపథ్యంలో ఆర్టీసీ క్రాస్ రోడ్‌లోని బస్ భవన్ వద్ద పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు.

# 42శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** బీసీల విషయంలో కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అందరికీ తెలుసని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చేందుకు కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. బీసీలకు రిజర్వేషన్లు ఇచ్చాకే స్థానిక ఎన్నికలకు వెళ్తామన్నారు. దేశంలోనే తొలిసారి కులగణన చేసింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. బీసీల సంక్షేమం కోసం చేస్తున్న కార్యక్రమాలను వాళ్లు గమనిస్తున్నారని చెప్పారు. బీసీలకు మేలు చేయడాన్ని భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు తట్టుకోలేక పోతున్నారని విమర్శించారు. ఈ వ్యవహారంలో భారత రాష్ట్ర సమితి, భాజపా నేతలు హైకోర్టులో ఇంప్లీడ్ కాలేదన్నారు. ఈ పార్టీల నేతలు చరిత్రహీనులుగా మిగిలిపోతారని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో మరోమారు చర్చించి ముందుకు వెళతామని అన్నారు.

# 42శాతం రిజర్వేషన్ల కోసం గట్టిగా యత్నించాం

(మొదటి పేజీ తరువాయి)

అవగాహన చేసుకుని తదుపరి చర్యలపై నిర్ణయం తీసుకుంటామని ఆయన తెలిపారు. హైకోర్టు 2025 సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు జరపాలని స్పష్టంగా చెప్పింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మేము గట్టి ప్రయత్నం చేశాం. కానీ, 2018లో బీఆర్ఎస్ ప్రభుత్వం రిజర్వేషన్ పరిమితిని 50 శాతం కట్‌ఆఫ్ చేసి చట్టం చేసింది. ఆ సమయంలో వారు ఓబీసీ రిజర్వేషన్‌పై ఎలాంటి కసరత్తు చేయలేదని భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు మాపై నిందలు వేస్తున్నాయి. కానీ ప్రజలు అమాయకులు కాదు, బీసీ సంఘాల నాయకులు అంతకంటే అమాయకులు కాదు. ఎంపిరికల్ డాటా లేకుండా రిజర్వేషన్ ఇవ్వలేమని కోర్టు అప్పటికే చెప్పింది. అందుకే మేము శాస్త్రీయంగా సిపెక్ సర్వే నిర్వహించాం. దానిని బిల్లు రూపంలోకి తెచ్చాం. ఎలాంటి పొరపాట్లు జరగకుండా జాగ్రత్తపడ్డాం అని స్పష్టం చేశారు. మేము అసెంబ్లీలో ఆమోదించిన బిల్లు గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉంది. తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును ఆపింది ఎవరు? బీజేపీ ప్రభుత్వం కదా? వాళ్లే బీసీలకు న్యాయం అడ్డుకుంటున్నారు. బీఆర్ఎస్ 50 శాతం స్లాబ్ దాటకుండా చట్టం చేసిందంటే అదే నిరూపణ. బీసీల నోటికాడి ముద్దను రెండు పార్టీలు లాక్కున్నాయని భట్టి విమర్శించారు. అందుకే మేము జీఓ 9 జారీ చేశాం. సర్వేలో పాల్గొనని పార్టీలు ఇవాళ మాపై విమర్శలు చేస్తూ తగుద నమా అంటున్నాయి. మిమ్మల్ని ప్రజలు క్షమించరు. న్యాయ స్థానాల్లో, రాజకీయంగా కూడా 42 శాతం రిజర్వేషన్ కోసం మా పోరాటం కొనసాగుతుందని భట్టి విక్రమార్క స్పష్టం చేశా రు. మేము బీసీ రిజర్వేషన్ల కోసం ధర్నాలు చేసినప్పుడు బీఆర్ ఎస్, బీజేపీ పార్టీలు ఎక్కడ ఉండేవి? అప్పట్లో మాతో రాలేదు, ఇప్పుడు రండి అంటున్నారని అంటూ ఆయన ఎద్దేవా చేశారు.

# సిజెఐ గవాయ్‌పై దాడి యత్నం కేసు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, అక్టోబర్ 09:** సుప్రీం చీఫ్ జస్టిస్ గవాయ్‌పై దాడికి పాల్పడిన న్యాయవాది రాకేశ్ కిశోర్‌పై సుప్రీంకోర్ట్ బార్ అసోసియేషన్ చర్యలు ప్రారంభించింది. రాకేశ్ సభ్యత్వాన్ని రద్దు చేసింది. దీంతోపాటు న్యాయస్థానం ప్రాంగణంలోకి కూడా ప్రవేశించకుండా ఆయన ఎంట్రీ కార్డును రద్దు చేసింది. తాజా ఉత్తర్వులు తక్షణమే అమల్లోకి వస్తాయని గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో వెల్లడించింది. సుప్రీంకోర్టులో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ పై ఓ న్యాయవాది దాడి చేసిన ఘటన తీవ్ర కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఇలాంటి అస్థిరమైన ప్రవర్తన కోర్టు అధికారికి పూర్తిగా తగదని, వృత్తిపరమైన నీతిని తీవ్రంగా ఉల్లంఘించడమేనని పేర్కొంది. సుప్రీంకోర్టు గౌరవాన్ని కూడా కాలరాయడమేనని తెలిపింది. న్యాయవాది రాకేశ్ కిశోర్ చేసిన దాడి స్వతంత్ర న్యాయవ్యవస్థపై.. పవిత్రమైన కోర్టు గది కార్యకలాపాలపై జరిగిన ప్రత్యక్ష దాడిగా అభివర్ణించింది. కాగా.. ఘటన నేపథ్యంలో బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రాకేశ్ కిశోర్ లాయర్ లైసెన్స్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఇటీవల ఓ కేసు విచారణ సమయంలో సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్‌పై లాయర్ కిశోర్ తన కాలి బూటుతో దాడికి యత్నించారు. భద్రతా సిబ్బంది అప్రమత్తమై దాన్ని అడ్డుకొని ఆయన్ను బయటకు తరలించారు. ఈ క్రమంలో ఆయన 'సనాతన ధర్మాన్ని అవమానిస్తే సహించేది లేదు' అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సీజేఐ స్పందిస్తూ.. ఇలాంటి బెదిరింపులు తనను ప్రభావితం చేయలేవన్నారు. ఈ ఘటనను ప్రధాని మోదీతో సహా పలు రాజకీయ పార్టీల అగ్రనేతలు, న్యాయవాదుల సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

# రాష్ట్రంలో భారీగా ఐఏఎస్‌ల బదిలీ

(మొదటి పేజీ తరువాయి)

ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి ముఖేష్ కుమార్ మీనా గురువారం ఆదేశాలు జారీ చేశారు. వీరిలో వివిధ సంస్థల డైరెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, సబ్ కలెక్టర్లు బదిలీ అయిన వారిలో ఉన్నారు. వైద్యారోగ్య,కుటుంబ సంక్షేమ డైరెక్టర్‌గా కేవీఎన్ చంద్రశేఖర్‌బాబు ,వ్యవసాయశాఖ డైరెక్టర్: మనజీర్ జిలానీ సమూన్, ఏపీపీఎస్‌సీ సెక్రటరీ: పి.రవి శుభాష్, ఏపీఎస్‌పీడీసీఎస్ చైర్మన్ అండ్ ఎండీ: శివశంకర్ లోతేటి, ఏపీ పౌరసరఫరాల కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ:ఎస్.ఢిల్లీరావు, ఇంటర్ విద్య డైరెక్టర్: పి.రంజిత్ బాషా, ఏపీ హౌసింగ్ బోర్డు కార్పొరేషన్ వైస్ చైర్మన్, ఎండీ: పి.అరుణ్‌బాబు, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ సెక్రటరీ: జేవీ మురళి, అడిషనల్ సీసీఎల్ఏ అండ్ జాయింట్ సెక్రటరీగా టీఎస్ చేతన్, ఏపీ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ వైస్ చైర్మన్,ఎండీ:బి.నవ్యఏపి ఎయిర్ పోర్టు డెవలెప్మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ ఎండి: సివి ప్రవీణ్ ఆదిత్య,ఇన్వర్మెషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, ఎక్స్ అఫీషియో డిప్యూటీ సెక్రటరీ జనరల్ అడ్మినిస్ట్రేషన్: కె ఎస్ విశ్వనాథ్,సివిల్ సప్లైస్ అండ్ ఎక్స్ అఫిషియో డిప్యూటీ సెక్రటరీ (వినియోగదారుల వ్యవహారాలు) : ఆర్ గోవిందరావు, ఏపి స్టేట్ కమిషన్ ఫర్ షెడ్యూల్ క్యాస్ట్ సెక్రటరీ: ఎస్ చిన్న రాముడు, ఏపి ట్రాన్స్ కో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్: జి సూర్యసాయి ప్రవీణ్ చంద్, బాపట్ల జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: భావనా, సోషల్ వెల్ఫేర్ డిపార్టుమెంట్ ప్రభుత్వ డిప్యూటీ సెక్రటరీ: సి విష్ణు చేతన్,వైద్యారోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డిప్యూటీ సెక్రటరీ: ఎస్ఎస్ సోబికా,ఏపీ మేరిటైమ్ బోర్డు, సీఈవో, ఏపీ మ్యారిటైం బోర్డు ఇన్‌ఫ్రాస్టెక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ పూర్తి అదనపు బాధ్యతలు: అభిషేక్ కుమార్,ర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్: నూరుల్ కోమర్,రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ : రాహూల్ మీనా,కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మెజిస్టేట్: అపూర్వ భరత్ శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్,అడిషనల్ డిస్ట్రిట్ మెజిస్ట్రేట్ : మంత్రి మౌర్య భరద్వాజ్, హౌసింగ్ డిపార్టుమెంట్ డిప్యూటీ సెక్రటరీ : సహదిత్ వెంటక్ త్రివినాగ్,ఏపీ డైయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీ, ఏపీ అమూల్ ప్రాజెక్ట్ స్పెషల్ ఆఫీసర్: మురళీధర్ కొమ్మిశెట్టి (ఐఆర్ఎస్ అధికారి),ఏపీ లెథర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వీసీ ఎండీ: ప్రసన్న వెంకటేష్.,యువజన సర్వీసులు,ఎండి ఏపి సొసైటీ ఫర్ ట్రైనింగ్ అండ్ ఎంఎ÷-లాయిమెంట్ ప్రమోషన్ కమిషనర్ భరణి (ఐఎఫ్ఎస్ అధికారి), అల్లూరి సీతారామరాజు జిల్లా జాయింట్ కలెక్టర్, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్: తిరుమణి శ్రీపూజిత నియమితులయ్యారు.

# స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ అన్ని పరిస్థితులను ఎదుర్కొంటూ వెళుతున్నాం

(మొదటి పేజీ తరువాయి)

జడ్పీ ఛైర్మన్ పదవుల ఎంపికను పీసీసీ నిర్ణయిస్తుంది. పీసీసీ నిర్ణయించే వరకు రాజకీయ ప్రకటనలు చేయవద్దు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ల కేసుపై పీసీసీ చీఫ్ పర్యవేక్షించాలి. ఉన్నత న్యాయస్థానం తీర్పు తర్వాత తదుపరి కార్యాచరణపై రాత్రి మరో భేటీ నిర్వహిస్తాం. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ క్రమంలో ఎన్నికల పక్రియను ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని పరిస్థితులను ఎదుర్కొని ముందుకెళుతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం కాంగ్రెస్ నేతలతో పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ జూమ్ మీటింగ్ నిర్వహించారు. స్థానిక ఎన్నికలు, నామినేషన్ పక్రియపై పార్టీ నేతలకు దిశానిర్దేశర చేసిన పీసీసీ చీఫ్.ముఖ్యమంత్రి పాల్గొని నేతలను ఉద్దేశించి మాట్లాడారు. నేటి నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ మొదటి విడత నామినేషన్ల పక్రియ ప్రారంభమైందన్నారు. వివిధ జిల్లాలకు సంబంధించిన ఇంచార్జి మంత్రులు ముఖ్య నాయకులతో సమావేశమై రిజర్వేషన్ల దామాషా ప్రకారం అభ్యర్థులను ÷నైల్ చేయాలని సూచించారు.పూర్తిస్థాయిలో సమయం కేటాయించి నామినేషన్ల పక్రియకు సమయం కేటాయించాలన్నారు. పీసీసీ లీగల్ టీమ్ నుంచి నామినేషన్ అప్లికేషన్‌కు సంబంధించి మోడల్ ఫార్మాట్ క్షేత్రస్థాయికి పంపించాలని సూచించారు. గాంధీ భవన్‌లో లీగల్ అంశాలను నివృత్తి చేసేందుకు కో- ఆర్డినేషన్ కమిటీ ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నంబర్ అందుబాటులో ఉంచాలని నేతలకు తెలిపారు. ఎన్నికల పక్రియపై అవగాహన ఉన్నవారు కమిటీలో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎంపీపీలు, జెడ్పీ చైర్మన్ పదవుల ఎంపికపై పీసీసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని.. అప్పటివరకు వాటిపై రాజకీయంగా ఎలాంటి ప్రకటనలు చేయొద్దని సీఎం ఆదేశించారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో జరిగే వాదనలు ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు. హైకోర్టులో బీసీ రిజర్వేషన్ కేసుపై పీసీసీ అధ్యక్షుడు పర్యవేక్షణ చేయాలని సీఎం తెలిపారు. కోర్ట్ తీర్పు తరవాత తదుపరి కార్యాచరణ కోసం రాత్రికి మరో సమావేశం ఉంటుందన్నారు. తొలివిడత కోసం రాత్రికి అభ్యర్థుల జాబితా సిద్ధం కావాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

# రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం

## ● స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపివేత

**తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్9:** తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల పక్రియను నిలిపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఈ మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన గెజిట్ నోటిఫికేషన్ నిలిపివేస్తున్నట్లు పేర్కొంది. హై కోర్టు ఉత్తర్వుల మేరకు ఎన్నికల పక్రియ ఆపేసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించింది.రాష్ట్రవ్యాప్తంగా జరుగనున్న ఎంపిటిసి, జడ్‌పిటిసి ఎన్నికలపై జారీ చేసిన గెజిట్‌ను నిలిపివేస్తూ ఆదేశాలు జారీ చేసింది. హైకోర్టు ఇచ్చిన తాజా తీర్పు మేరకు సెప్టెంబర్ 29న విడుదల చేసిన ఎన్నికల నోటిఫికేషన్‌ను తాత్కాలికంగా సస్పెండ్ చేసినట్లు ఎన్నికల సంఘం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలు అందిన వెంటనే ఎన్నికల పక్రియను నిలిపివేస్తూ ఎన్నికల కమిషన్ గెజిట్ విడుదల చేసింది. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి వచ్చిన మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ కూడా తాత్కాలికంగా రద్దు అయ్యింది. ఎన్నికల పక్రియను కొనసాగించాలా లేదా అన్నదానిపై హైకోర్టు తుది ఆదేశాల తర్వాతే నిర్ణయం తీసుకుంటామని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల వేళ ఊపందుకున్న రాజకీయ వాతావరణం కొంత శాంతించింది.

# "ప్రతి బిడ్డ ఆరోగ్యంగా ఉండాలి"

- నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు
- బుర్రకాయలగూడెం అంగన్‌వాడీ కేంద్రం పరిశీలన




**తొలి అక్షరం/గణపురం, అక్టోబర్ 09:** పోషణలోపంతో బాధపడుతున్న చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీతి అయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు తెలిపారు. గురువారం గణపురం మండలంలోని బుర్రకాయల గూడెం అంగన్ వాడీ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నారులు పూల బొకే అందించి ఆమెకు స్వాగతం పలికారు. చిన్నారులతో ఆప్యాయంగా మాట్లాడుతూ, "మీ పేరేంటి... నాకోసం ఎదురు చూస్తున్నారా?" అంటూ వారిని పలకరించారు. తరువాత ఆమె పోషణ లోపంతో బాధపడుతున్న చిన్నారుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో ప్రస్తుతం 140 మంది చిన్నారులు పోషణలోపంతో బాధపడుతున్నారని, వారికి తగిన వైద్య శిబిరాలు నిర్వహించి, అవసరమైన పోషకాహారాన్ని అందించాలని ఆమె సూచించారు. అలాగే గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు అందిస్తున్న బాలామృతం గురించి, అలాగే కిశోర బాలికలకు పంపిణీ చేస్తున్న పల్లి, మిల్లెట్ చిక్కీలువివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో మొత్తం 8,550 మంది కిశోర బాలికలకు పల్లి, మిల్లెట్ చిక్కీలు అందిస్తున్నామని అధికారుల నుండి సమాచారం అందుకున్న ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్రం నిర్వహణ బావుందని సిబ్బందిని అభినందించారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు పోషణ మాసంలో భాగంగా సీమంతాలు చేసి ఆరోగ్య పరిరక్షణ చర్యలు పాటించాలని, క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేపించుకుంటూ వైద్యుల సలహాలు, సూచనలు పాటిస్తూ సుఖ ప్రసవాలతో పాటు ఆరోగ్య వంతమైన బిడ్డలకు జన్మనివ్వాలని సూచించారు. అంతకు ముందు రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఓపి రిజిస్టర్ పరిశీలించారు. ఎలాంటి వ్యాధులకు సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆశాలకు ఆశా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు విచ్చేసిన ప్రభరి అధికారి పౌసమి బసుకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, సిపిఓ బాబురావు, ఉప వైద్యాధికారి డా శ్రీదేవి, డా ఉమాదేవి పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసిన నెక్కొండ మండల కాంగ్రెస్ నాయకులు



**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం కేంద్రం నుండి ఇటీవల గౌరవ నర్సంపేట నియోజకవర్గ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మాతృ మూర్తి దొంతి కాంతమ్మ వారిళ గత కొన్ని రోజుల క్రితం మరణించగా ఎమ్మెల్యే ని కలిసి పరామర్శించిన, నెక్కొండ మండలకాంగ్రెస్ నాయకులు టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల అధ్యక్షులు బక్కి అశోక్, ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, వర్కింగ్ ప్రెసిడెంట్స్ మాదాటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్ లావుడ్యా తిరుమలేష్, కోశాధికారి కేవీ సుబ్బారెడ్డి, రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, కర్ర చెన్న రెడ్డి, నర్సంపేట కోర్టు ఏ జి పి బండి శివ, మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, మహమ్మద్ కలిల్, రామాలయం డైరెక్టర్ గుంటుపల్లి ప్రభాకర్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, చల్లా పాపి రెడ్డి, మేరుగు విజయ్, మెట్టు నర్సింహా రెడ్డి, మైనారిటీ నాయకులు షైక్ షబ్బీర్ మహమ్మద్ అన్వర్, ఆఫ్జల్ గంధం సుధాకర్ బొల్లెబోయిన సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం, వర్షపు నీటి ప్రవాహంపై ప్రజా ఆందోళన

**అజయ్ కుమార్ రెడ్డి సరిగా మార్గం ఏర్పాటు కాకపోతే కాలనీలు మునిగే ప్రమాదం**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్9:** బాచుపల్లిలోని కెన్నెడే స్కూల్ నుంచి నందనవనం కాలనీ మరియు బొల్లారం వెళ్ళే ప్రధాన రహదారిపై సీసీ రోడ్డు పనులు ప్రారంభమైనట్లు తెలుస్తోంది. బీజేపీ పార్టీ మాజీ ఎన్ ఎం సి సెక్రటరీ అజయ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, రోడ్డు పనులు జరుగుతున్నందుకు సంబంధిత సిబ్బంది మరియు అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ రోడ్డు క్రమంలో కెన్నెడే స్కూల్ నుంచి వర్షపు నీరు నందనవనం కాలనీ మీదుగా ప్రవహిస్తూ ఎస్ జె బి హిల్స్ మరియు శ్రీ హెూమ్స్ కాలనీలను మునిగే ప్రమాదం ఉంచుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. అజయ్ కుమార్ రెడ్డి సూచించారు, కొత్తగా వేసే సీసీ రోడ్డు వలన నీటి ప్రవాహం తప్పుగా మళ్లించబడకుండా, బొల్లారం వైపు సరైన తలుపులు ఏర్పాటు చేయడం తక్షణమే అవసరం. ఇంజనీర్ విభాగం ఈ సూచనలను వెంటనే అమలు చేస్తారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కన్నీడీ నుంచి వర్షపు నీరు సరిగా మళ్లించకపోతే, రేపు జరిగే ముప్పుకు స్థానిక నాయకులు మరియు ఎన్ ఎం సి సిబ్బంది భాద్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. లేకపోతే, ప్రజా సమస్యల పరిష్కారానికి బీజేపీ పార్టీ ఉద్యమానికి దిగాల్సి వస్తుందని కూడా ఆయన పేర్కొన్నారు

# సీతారాంపురం శ్రీరామగిరి బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పలు కుటుంబాలను పరామర్శ

- బూత్ అధ్యక్షుడు వేల్పుల రాజు ఆధ్వర్యంలో సీతారాంపురం
- శ్రీరామగిరిలో పరామర్శలతో మనసులు గెలుచుకున్న మండల అధ్యక్షుడు రాజు




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం), అక్టోబర్9:** నెల్లికుదురు మండల కేంద్రంలోని సీతారాంపురం గ్రామంలో బూత్ అధ్యక్షుడు వేల్పుల రాజు ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు చందు రాజు గ్రామ ప్రజలతో సమావేశమయ్యారు. ప్రజల సమస్యలు, అభివృద్ధి అంశాలపై చర్చించి, ఆత్మీయంగా మమేకమయ్యారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన లింగంపల్లి వెంకటమ్మ కుటుంబాన్ని చందు రాజు పరామర్శించి సానుభూతి తెలిపారు. అనంతరం శ్రీరామగిరి గ్రామంలో బూత్ అధ్యక్షుడు చంటి ఆధ్వర్యంలో మరణించిన గొల్లపెల్లి ఏకాంతం గౌడ్ కుటుంబాన్ని సందర్శించి ఓదార్చారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, పార్టీ తరఫున సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. జిల్లా మాజీ ఉపాధ్యక్షులు నల్లని పాపారావు, జిల్లా నాయకులు చెట్ల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శులు రాస యాకిరెడ్డి, జాటోత్ యుగంధర్, మండల ఉపాధ్యక్షులు కుక్కల ఐలయ్య, వంగల రామచంద్రు, నాయకులు తోట రమేష్, దుస్స యాకన్న, పోరండ్ల రవితేజ, బూత్ అధ్యక్షులు తోట సురేష్, నిమ్మకంటి యాకన్న, జిలకర యాకన్న, కనుకుంట్ల శ్రీకాంత్, గుండెబోయిన వీరభద్రం, యాకయ్య, జిలకర మహేష్, గువ్వా వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు విజ్ఞాన సామాజిక విలువలు పెంపెంపొందించుకోవాలి

- మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్




**తొలి అక్షరం/నెక్కొండ అక్టోబర్ 9:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలోని విద్యార్థులు విద్యతోపాటు సమకాలీన సామాజిక విలువలు, శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని మోటివేషనల్ స్పీకర్ కజాంపురం దామోదర్ అన్నారు. నెక్కొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఏర్పాటుచేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో వారు మాట్లాడుతూ . కళాశాల స్థాయిలో సమాజం తల్లిదండ్రులు, గురువులు.. హర్షించని అసాంఘిక కార్యక్రమాలవైపు పోకూడదని, విద్యార్థులు విద్యపట్ల ఆసక్తిపెంచుకోవాలని, అన్నారు. ఉద్వేగభరితమైన ఆలోచనలు కలిగే ఈ వయస్సులో సరియైన దిశలో మళ్లించాలని, అందుకోసం మనం గొప్పగొప్ప శాస్త్రవేత్తల, తత్వవేత్తల జీవితాలను చదివి స్ఫూర్తిని పొందాలని అన్నారు. పేదరికపు భావదాస్యంనుండి ఉన్నతస్తితివైపు ఎదగాలనే దృష్టికోణం విద్యార్థులకు ఉండాలని, ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని అందుకనుగుణంగా దైనందిన చర్యలను, అలవాట్లను మార్చుకొని ఎదగాలని అన్నారు. ఉన్నతంగా ఎదగాలంటే ఉన్నతమైన ఆలోచనలు చేయాలని సూచించారు. అత్యంతవిలువైన చదువును నిర్లక్ష్యం చేయకుండా శ్రద్ధ కనబరుస్తూ గమ్యంవైపు సాగాలని అన్నారు. "లెండి, మెల్కొండి, గమ్యం చేరేదాకా విషమించకండి" అని చెప్పిన స్వామి వివేకానదుని బోధనలు ఆచరణీమని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షతవహించిన దామెర నర్సయ్య (రిటైర్డ్ డి.ఎస్.పి) మాట్లాడుతూ .. దిన దినం మన విలువలను పెంచుకునేవిధంగా మన ఆలోచనలు ఉండాలని, తగ్గిపోయేవిధంగా ఉండకూడదని, తల్లిదండ్రులు గర్వించేలా ఎదగాలని అన్నారు. 'సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్' హనుమకొండ వారు నిర్వహించిన ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి కరుణా శ్రీ గారు అధ్యక్షతవహించగా సంస్థ కార్యదర్శి తేరాల యుగంధర్, కళాశాల అధ్యాపకులు పి. శారద, పి. ఆనందం, డా. వి. ప్రభాకర్, పి. రంజిత్ కుమార్, పెండ్లి అశోక్ కుమార్, వై. సంపత్, పి. ఉమారని, వి. శ్రీలత, కె. భీమేందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# త్వరలోనే వాస్తవాలను వెల్లడిస్తాం

- గురుకుల ప్రిన్సిపల్ ప్రీతి హామీ
- హర్షవర్ధన్‌ను పరామర్శించిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్
- విద్యార్థుల భద్రతపై నిర్లక్ష్యం చేస్తే సహించం. ఏఐఎస్ఎఫ్



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పరిధిలోని చటాన్‌పల్లి గురుకుల పాఠశాలలో చోటుచేసుకున్న విద్యార్థి అనారోగ్య ఘటన ఆందోళన కలిగిస్తోందని ఏఐఎస్ఎఫ్ఐ నేతలు అన్నారు. ఫినాయిల్ తాగి అస్వస్థతకు గురైన విద్యార్థి హర్షవర్ధన్ ప్రస్తుతం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలిసిన ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్ నాయక్ గురువారం ఆస్పత్రికి వెళ్లి విద్యార్థిని పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య స్థితిని వైద్యుల నుంచి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విద్యార్థి తల్లిదండ్రులను కలసి సంఘటనకు గల కారణాలను వివరంగా ఆరా తీశారు. తర్వాత చటాన్‌పల్లి గురుకుల పాఠశాలను సందర్శించిన ఆకాష్ నాయక్ అక్కడి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆకాష్ నాయక్ మాట్లాడుతూ...గతంలో కూడా విద్యార్థుల భద్రతపై పలు ఫిర్యాదులు వచ్చినా సరైన చర్యలు చేపట్టలేదు. నేడు ఇలాంటి ఘటనలు జరగడం విచారకరం. విద్యార్థుల ప్రాణాల విషయంలో నిర్లక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేస్తూ, సంఘటనపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలను వెలికి తీయాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థుల భద్రతా చర్యలను మరింత పటిష్టం చేయాలని, పాఠశాలల్లో ఉన్న లోపాలను తక్షణమే సరిదిద్దాలని ఆకాష్ నాయక్ సూచించారు. చటాన్‌పల్లి గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రీతి మాట్లాడుతూ...సంఘటనపై అంతర్గత విచారణ కొనసాగుతోంది. విద్యార్థి ఆరోగ్యం స్థిరంగా ఉంది. ఈ ఘటనకు గల కారణాలను పూర్తిగా నిర్ధారించిన తరువాత అన్ని నిజా నిజాలను వెల్లడిస్తాము అని స్పష్టం చేశారు. విద్యార్థుల భద్రతపై రాజీ ఉండకూడదు. గురుకుల విద్యాలయాలు విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దే ఆలయాలు కావాలి, ఆందోళనకు కారణమయ్యే ప్రదేశాలు కాదు, అని ఆకాష్ నాయక్ వ్యాఖ్యానించారు. స్థానికులు, తల్లిదండ్రులు కూడా పాఠశాలల్లో భద్రతా చర్యలపై ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని, బాధ్యులపై కఠిన శిక్షలు విధించాలని డిమాండ్ చేశారు.

# 69వ ఎస్‌జిఎఫ్ జోనల్ లెవెల్ టోర్నమెంట్



**తొలి అక్షరం/ గణపురం, అక్టోబర్ 9:** 69వ ఎస్ జి ఎఫ్ జోనల్ లెవెల్ టోర్నమెంట్ కం సెలక్షన్స్ పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ చెల్పూర్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలువుల అశోక్ ఆధ్వర్యంలో ఎస్ జి ఎఫ్ జోనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం సాంబరాజు సమక్షంలో అండర్ 14 అండర్ 17 బాల బాలికలకు క్రీడలను ఘనంగా నిర్వహించారు. జిల్లా డి వై ఎస్ ఓ చిర్ర రఘు, పేట టీఎస్ ప్రెసిడెంట్ సిరంగి రమేష్, పేట టిఎస్ సెక్రటరీ గట్టికొప్పుల సురేష్, జిల్లా ఎస్జీఎఫ్ సెక్రటరీ జైపాల్, జోనల్ సెక్రెటరీ విజిత, ప్రతాప్, సరిత, వ్యాయామ ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హజరత్ ఖాజా బందేనవాజ్ దర్గా సందర్శన

**- గుల్బర్గా పర్యటనలో షాద్ నగర్ జర్నలిస్ట్ కేపీ తదితర మిత్ర బృందం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** కర్ణాటకలోని గుల్బర్గా హజరత్ ఖాజా బందేనవాజ్ దర్గాను షాద్ నగర్ సీనియర్ జర్నలిస్టు ఎండి ఖాజాపాషా కేపీ, సీనియర్ నాయకులు రషీద్ భాయ్, మాజీ జర్నలిస్ట్ అక్రమ్, కొత్తపేట ఉస్మాన్ తదితరులు సందర్శించుకున్నారు. గుల్బర్గా అత్యంత పవిత్రమైన దర్గాలో హజరత్ ఖాజా బందేనవాజ్ తదితర దర్గా షరీఫ్ లను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అందరూ బాగుండాలి.. లోకం సుభిక్షంగా ఉండాలి అని హజరత్ ఖాజా బందేనవాజ్ ను వేడుకున్నట్లు తెలిపారు.

# పోలీసుల చేయూత..



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** రామన్నపేట పోలీస్ స్టేషన్లలో వీధులు నిర్వహిస్తున్న హెూమ్ గార్డ్ ఉపేందర్ చారి గురువారం ఉదయం రామన్నపేటలో విధులు నిర్వహిస్తున్న సమయంలో రోడ్డు ప్రమాదంలో మరణించినారు. వారి కుటుంబానికి అండగా తక్షణమే సిపి సుధీర్ బాబు రాచకొండ హెూంగార్డ్ సంక్షేమం నుంచి 10000 రూపాయలు, భువనగిరి హెడ్ క్వార్టర్స్ తరఫున అడిషనల్ ఎస్పీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు, హెచ్ సి సి ఉమెన్ పిసిఎస్ కలిసి లక్ష రూపాయలను అడిషనల్ ఎస్పీ వినోద్ కుమార్ సార్, అడ్మిన్ ఆర్ ఐ శ్రీనివాస్ హెడ్ క్వార్టర్స్ తరఫున వారి కుటుంబ సభ్యులకు డబ్బులు అందజేశారు

# విధి నిర్వహణలో రోడ్డు ప్రమాదంలో మరణించిన ఉపేందర్‌కు సిపిఎం నివాళి



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** రామన్నపేటలో విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డ్ కూరెళ్ళ ఉపేందర్ చారి మృతికి సిపిఎం రామన్నపేట మండల కమిటి సంతాపం తెలిపింది. పూల మాల వేసి జోహార్లు అర్పించి ఉపేందర్ చారి కుటుంబానికి ప్రభుత్వం పోలీస్ శాఖ ఆదుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు మేక అశోక్ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యులు వనం ఉపేందర్, బల్గురి అంజయ్య, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, మాజీ సర్పంచ్ మిర్యాల భాస్కర్, గుంజె సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి నేలకు ఒరిగిన వరి పంటలు





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** కొమ్మాయిగూడెం గ్రామంలో 100 నుంచి 200 ఎకరాల నేలకు ఒరిగిన వరి పంటలుఅకాల వర్షానికి కోమ్మాయిగూడెం గ్రామంలో రైతులు వరి కోసుకునే సమయంలో గత రెండు రోజుల క్రితం వచ్చిన ఈదుదుగాలులకు అకాల వర్షానికి సుమారు 200 ఎకరాల వరకు నేలమట్టమై ముస రావడానికి సిద్ధంగా ఉన్నాయి అప్పులు తెచ్చిన రైతు సుమారుగా ఎకరానికి 40000 ఖర్చు వరకు చేసి పంటపొలం కోసుకునే దశలో వరి పంట నేల కొరకడం ద్వారా దిక్కు తోచని స్థితిలో రైతులు ఆవేదన చెందుతున్నారు ప్రభుత్వం తమని ఆదుకోవాలని వేడుకుంటున్నారు

**రామన్నపేట ఏవో ఎజాజ్ అలీ ఖాన్**

పంట పొలాలను పర్యవేక్షించి నివేదిక తయారు చేసి ప్రభుత్వం దృష్టికి పంపిస్తా రైతులకు న్యాయం జరిగే విధంగా చూస్తాం.

## ఉద్దేశపూర్వకంగానే బీసీలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- భువనగిరి పార్లమెంటు బిజెపి సోషల్ మీడియా కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** బీసీలను నట్టేట ముంచే దిశగా రాష్ట్ర ప్రభుత్వం 42%.బీసీ బిల్లు పాస్ కాదని ముందే తెలిసిన పట్టించుకోని ప్రభుత్వం.స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేని కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతారహితంగా ఎన్నికలను వాయిదా వేసే విధంగా తొందరపాటు చర్యలతో బీసీలను బలి పశువులను చేస్తూ ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తూ తెలంగాణలో ఎన్నికలు నిర్వహించకుండా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడం అనే సాకులు చూపిస్తూ దానికి కావలసిన ప్రణాళిక బద్ధంగా చట్ట సవరణ చేయకపోవడం తద్వారా బీసీలను కించపరిచే విధంగా కాంగ్రెసు ప్రభుత్వం వ్యవహరించడం శోచనీయం ఇప్పటికైనా కోర్టుకు సరైన నివేదికను ఇచ్చి బీసీలకు రాజకీయంగా జరుగుతున్నటువంటి అన్యాయాలను వివరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేస్తుంది.

## భువనగిరిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరిలో పట్టణంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## గంజాయి స్వాధీనం చేసుకున్న తుర్కపల్లి పోలీసులు

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** బిల్య నాయక్ తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు టాటా ఏసిఇ వాహనంలో అక్రమంగా గంజాయిని కలిగి ఉన్నారనే విశ్వస నీయ సమాచారం మేరకు,తుర్కపల్లి ఎస్సై తన సిబ్బందితో కలిసి ములకలపల్లి గ్రామ శివారులోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద టాటా ఏసిఇ వాహనం బిఆర్. నెంబర్. టిఎస్-08-యుబీ-6841 (Br.No.TS-08-UB-6841)అపి తనిఖీ చేయగా బ్రౌన్ టేప్ చేసిన రెండు కవర్లలో సుమారు 1.460 కిలోల గంజాయి స్వాదీనం చేసుకోడం జరిగింది.



# మాన్యశ్రీ కాన్షీరాం ఆశయ సాధనకు కృషి చేస్తాం

**బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీల ఆధ్వర్యంలో ఉద్యమ జ్యోతికి ఘన నివాళులు**





**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** షాద్‌నగర్ పట్టణంలో రంగారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ మరియు ధర్మ సమాజ్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బహుజన సమాజ పార్టీ (బీఎస్పీ) వ్యవస్థాపకుడు మాన్యశ్రీ కాన్షీరాం 19వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ముఖ్య కూడలిలో కాన్షీరాం చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, ఆయన సేవలను స్మరించుకున్నారు.రంగారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ నాయకులు శ్రీధర్ వర్మ, మల్లేష్ మాట్లాడుతూ...సామాజిక సమానత్వ ఉద్యమ జ్యోతి , కాన్షీరాం సమాజంలోని కులవివక్ష, అసమానతలు, అణచివేతలపై అవిశ్రాంత పోరాటం చేసిన మహానుభావుడని కొనియాడారు. బహుజన సమాజాన్ని చైతన్యవంతం చేసి, ఆత్మగౌరవం కోసం ఆయన చేసిన త్యాగాలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచాయి. ఆయన బోధనలు సామాజిక సమానత్వానికి బలమైన పునాది వేశాయని పేర్కొన్నారు. దళితులు, బీసీలు, మైనారిటీలు, శోషిత వర్గాలను ఒకే జెండా కింద ఐక్యం చేసి, రాజకీయ, సామాజిక, ఆర్థిక శక్తిగా నిలిపిన ఘనత కాన్షీరాందని వారు వివరించారు. అనంతరం ధర్మ సమాజ్ పార్టీ నాయకులు చెన్నయ్య, రాకేష్ మాట్లాడుతూ..విప్లవాత్మక మార్పుల స్ఫూర్తి, కాన్షీరాం జీవితం ఒక ఉద్యమమని, ఆయన సేవలు కేవలం బీఎస్పీ స్థాపనకే పరిమితం కాదని తెలిపారు.అణగారిన వర్గాల సామాజిక, రాజకీయ, ఆర్థిక ఉద్ధరణ కోసం ఆయన జీవితాన్ని అర్పించారు. డా. అంబేద్కర్ చూపిన మార్గంలో నడుస్తూ, బహుజన సమాజాన్ని బలోపేతం చేశారు. జాతి ఆధారంగా విభజన కాదు, ఐక్యతే నిజమైన మార్పును తెస్తుంది అనే ఆయన నినాదం బహుజన శక్తిని నిర్మించిందని అన్నారు. కాన్షీరాం కృషి వల్లే భారత రాజకీయాల్లో 'బహుజన' అనే పదం గౌరవప్రదంగా నిలిచిందని, నేటి యువత ఆయన ఆలోచనలను ఆచరణలో పెట్టి సమాన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. **కాన్షీరాం ఆశయ సాధనకు కట్టుబడి** కాన్షీరాం ఆశయాలను సాకారం చేయడానికి అంకితభావంతో పనిచేస్తామని జేఏసీ, ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సంకల్పం తీసుకున్నారు. కుల, మత, ఆర్థిక అసమానతలపై పోరాటం కొనసాగించి, బహుజన సమాజానికి న్యాయం, సమానత్వం, ఆత్మగౌరవం సాధించే దిశగా ముందుకు సాగుతామని వారు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర నాయకులు హైమద్ పాషా, జిల్లా జేఏసీ కో-కన్వీనర్ శ్రీధర్ వర్మ ముదిరాజ్, మండల ఇన్‌చార్జి మల్లేష్, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు గంటవెల్లి రాకేష్, జిల్లా కోశాధికారి నరసింహ, జిల్లా మీడియా ఇన్‌చార్జి నరేష్, మండల అధ్యక్షులు చెన్నయ్య, కో-కన్వీనర్ నాగరాజు, మండల నాయకులు శివ, యాదయ్య, ఆనంద్, శివకుమార్, శ్రీను, సైదులు, సురేష్, రాఘవేందర్, కే. చెన్నయ్య, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## సత్తా చాటిన కృష్ణవేణి పాఠశాల పూర్వ విద్యార్థి

**మహబూబ్నగర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్‌గా అనుమిత్ర నియమకం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** పట్టు వదలకుండా చదివి అటు తల్లిదండ్రుల, తమ గురువుల కలలను నెరవేరుస్తూ అత్యుత్తమ ప్రతిభను కనబరచి తన లక్ష్యాన్ని సాధించింది. ఏ.అనుమిత్ర పాఠశాల స్థాయి నుండే ఉన్న తన కలను నెరవేర్చుకోవడం కోసం అహర్నిశలు కష్టపడి చదివేదని కృష్ణవేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రఫత్ సుల్తానా అన్నారు. తను నేడు మహబూబ్నగర్ జిల్లా డిప్యూటీ కలెక్టర్ గా అనుమిత్ర ఎంపిక అవ్వడం పట్ల పాఠశాల చైర్మన్ ఎం. ఎం.షరీఫ్ డైరెక్టర్ ఎం.ఏ.సత్తార్ , అకడమిక్ మేనేజర్ బాలాజీ మరియు జోనల్ మేనేజర్ అబ్దుల్ వహీద్ హర్షం వ్యక్తం చేశారు. తన ఈ సక్సెస్ లో ఎల్లప్పుడూ అనుమిత్ర తల్లిదండ్రులు న్యాయవాది అంజయ్య మరియు భాగ్యమ్మ కృషి కొనియా దడగినదని అన్నారు. అంతేకాదు పాఠశాలలో చదివిన ఎంతో మంది విద్యార్థులు డాక్టర్స్, ఇంజనీర్స్ మరియు అనేక మంది విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఇటు పాఠశాలకు అటు తమ తల్లిదండ్రులకు పేరుప్రఖ్యాతులు తేవడం పట్ల ప్రిన్సిపాల్ మరియు ఉపాద్యాయులు హర్షం వ్యక్తం చేశారు.

## ఒక్కో వ్యక్తికి పడిన బాకీనీ కార్డుల రూపేణా పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న బిఆర్ఎస్ పార్టీ

- **కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చి22 నెలల్లో ఒక్కో వ్యక్తికి ఎంత బాకీ పడ్డదో ప్రజలకు తెలియజేస్తున్న బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మోత్కూర్ మండలం అనాజిపురం గ్రామంలో స్థానిక, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఇంటింటికీ తిరిగి బాకీ కార్డులను పంపిణీ చేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు నీవూరి ధర్మేందర్ రెడ్డి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 22 నెలల్లో ఇప్పటివరకు ఒక్కో వ్యక్తికి ఎంత బాకీ పడ్డదో తెలియచేస్తూ కాంగ్రెస్ నాయకులు ఓట్ల కోసం మీ వద్దకు వచ్చినప్పుడు వాళ్ళు ఇచ్చిన హామీల గురించి ప్రశ్నించాలని, బాకీ కార్డులు చూపించి ఎండ గట్టాలని ప్రజలకు పిలుపును ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మోత్కూరు మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబోయిన రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు జంగ శ్రీను,మాజీ మార్కెట్ చైర్మన్ కొనతం యాకుబ్ రెడ్డి,మాజీ రైతుబంధు సమితి మండల అధ్యక్షులు కొండ సోమల్లు, మున్సిపల్ ప్రధాన కార్యదర్శి గజ్జి మల్లేష్,మాజీ ఎంపిటిసి పానుగుల్ల విష్ణుమూర్తి,గ్రామ శాఖ అధ్యక్షులు వల్లందాస్ వెంకటయ్య,గ్రామ శాఖ అధ్యక్షులు సైదులు,బండి రాజు, మర్రిపల్లి చంద్రయ్య,దొండ నరసయ్య,నాయకులు కొల్లు శంకర్,బర్రె శంకర్,కొంపెల్లి అంజయ్య,నిమ్మల సత్యనారాయణ,మల్లం సైదులు, తదితరులు పాల్గొన్నారు.చేకూరి వెంకన్న,చుక్క కృష్ణ,శేఖర్ రెడ్డి, మెట్టు వీరస్వామి,కొంపెల్లి అంజయ్య,పొన్నెబోయిన మత్స్యగిరి,తదితరులు పాల్గొన్నారు.

# ఊహించినదే జరిగింది - నకిలీ జీఓతో సర్కార్ ఫెయిల్యూర్

- **42% బీసీ రిజర్వేషన్లపై రేవంత్ డ్రామా బట్టబయలు**
- **ప్రభుత్వ చేతగాని తనం వల్ల అయోమయంలో బీసీలు**
- **స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని మరోసారి నిరూపితం అయింది**
- **బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి ఆగ్రహం**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించుటలో రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని హైకోర్టు స్టే విధించడం ద్వారా మరోసారి నిరూపితం అయిందని బిజెపి కొందుర్గు మండల అధ్యక్షులు చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈరోజు కొందుర్గు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదరాబాదరాగా చెల్లని జీవో తెచ్చి తామేదో బీసీ సామాజికవర్గాన్ని ఉద్ధరిస్తున్నట్టు షో చేసి చట్టం ముందు బోర్లా పడిందని అన్నారు. తెలంగాణ సమాజం ఎలక్షన్లు జరగవని ముందే ఊహించిందని, ప్రజల మనోభావాలను దెబ్బతీస్తూ నకిలీ జీవో ద్వారా ఎలక్షన్ నిర్వహిస్తామని ప్రగల్భాలు పలికిన ప్రభుత్వం ఇప్పటికే రెండు సంవత్సరాల కాలనీ వృధా చేసిందని, తక్షణమే బీసీ సమాజానికి క్షమాపణలు చెప్పాలని అన్నారు. డ్రామాలు ఆపి ఎలా ముందుకు వెళితే ఎలక్షన్లు జరుగుతాయనేది ఆలోచన చేయాలని, రిజర్వేషన్ల పేరుతో బీసీలకు అన్యాయం చేయాలని చూస్తే భారతీయ జనతా పార్టీ చూస్తూ ఊరుకోదని, ప్రజా కోర్టులో శిక్ష తప్పదని స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ భూస్థాపితం కాక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బోయ శంకర్, బీజేవైఎం నాయకులు బోయ అశోక్, నాయకులు యాదయ్య, శేఖర్, మహేష్, కిరణ్ పాల్గొన్నారు.

# ఫినాయిల్ తాగిన ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యార్థి

**షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆస్పత్రిలో చికిత్స**

**బాధితుడు మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల విద్యార్థి హర్షవర్ధన్**


**పూర్తి వివరాలు చెప్పడానికి నిరాకరించిన విద్యార్థి తండ్రి, గురుకుల పాఠశాల అధ్యాపకులు**



**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండల మహాత్మా గాంధీ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల పదవ తరగతి విద్యార్థి హర్షవర్ధన్ ఫినాయిల్ తాగాడు. దీంతో అనారోగ్యానికి గురైన హర్షవర్ధన్ ను వెంటనే మెరుగైన చికిత్స కోసం షాద్ నగర్ ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రికి తరలించారు. గురుకుల పాఠశాలలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే ఫినాయిల్ విద్యార్థి హర్షవర్ధన్ ఎందుకు తాగాడు అన్న విషయం ఇంకా తెలిసి రాలేదు. ప్రభుత్వాసుపత్రి వద్ద చికిత్స పొందుతున్న విద్యార్థి తండ్రి రమేష్ ను మీడియా అడుగగా వివరాలు చెప్పడానికి నిరాకరించాడు. అదేవిధంగా అక్కడే ఉన్న గురుకుల పాఠశాల ఉపాధ్యాయుడు సైతం తమకు తెలవదు అన్నట్టు మీడియాతో మాట్లాడారు. ఏం జరిగిందని అడగగా తన తెలియదని సమాధానం చెప్పడంతో మరి ఇక్కడ ఎందుకు ఉన్నారని ప్రశ్నించగా అక్కడి నుండి వెళ్లిపోయాడు. కేశంపేట గురుకుల పాఠశాలకు సంబంధించి పట్టణంలోని చటాన్ పల్లి వద్ద ఈవిద్య సంస్థను నిర్వహిస్తున్నారు. బాలుడు ఫినాయిల్ ఎందుకు తాగాల్సి వచ్చింది? ఎవరైనా బలవంతంగా తాపారా లేక అక్కడ ఉంటే పొరబడి తాగాడా అన్న విషయాలు పూర్తిగా తెలియాల్సి ఉంది. ఉన్నతాధికారులు రంగంలోకి దిగితే తప్ప ఈ విషయం తెలియదు. ఈ మధ్యకాలంలో ప్రజెంట్ పాఠశాలల నిర్వహణపై అనేక ఆరోపణలు వస్తున్న విషయం విధితమే. ఓ గిరిజన విద్యార్థిని ఇటీవల టార్గెట్ చేసి రెసిడెన్షియల్ పాఠశాల నుండి తరిమివేసిన సంఘటన మరువకముందే మరో సంఘటన వెలుగు చూస్తోంది.

## రుణాల మంజూరు కోసం తెలంగాణ గ్రామీణ బ్యాంకు చుట్టూ తిరుగుతున్న రైతులు మహిళా సంఘాలు

- **రుణాల కోసం సరైన సిబ్బంది లేకపోవడంతో రోజులు గడుస్తున్నాయి అంటున్న రైతులు మహిళా సంఘాలు**
- **ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులు ఖాళీ రుణాల కోసం ఇబ్బందులు పడుతున్న రైతులు,మహిళా సంఘాలు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకులో గత రెండు నెలల నుండి ఫీల్డ్ ఆఫీసర్ పోస్టులు ఖాళీగా ఉండడంతో, బ్యాంకుకు రుణాల కొరకు, మరియు రుణాల రెన్యువల్ కొరకువచ్చే రైతులు, అట్లాగే మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ లోన్లకు,మహిళా సంఘాల వాళ్ళు తీర్మానాలు చేసి ఎంసీబీలు అయిన తర్వాత కూడా సకాలంలో రుణాలు మంజూరు కాక మహిళా సంఘాల వాళ్ళు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి వెంటనే ఒక ఫీల్డ్ ఆఫీసరునైన తెలంగాణ గ్రామీణ బ్యాంకు కేటాయించాలని కోరడం జరిగింది. అట్లాగే ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో వ్యాపారాలు వృద్ధి చెంది, స్థానిక బ్యాంకులో ఖాతాలు ఎక్కువైనందున, స్థానిక తెలంగాణ గ్రామీణ బ్యాంకులో మహిళా సంఘాల వాళ్ళు, రైతులకు, వ్యాపారులకు ఏకైక బ్యాంకు కావడంతో ఆ బ్యాంకు పైన తీవ్రమైన పని ఒత్తిడి ఉన్నందున, ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, ఆత్మకూరు(ఎం) మండల కేంద్రానికి ఒక కమర్షియల్ బ్యాంక్ ని ఏర్పాటు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్న రైతులు మహిళా సంఘాలు మరియు బ్యాంకు వినియోగదారులు, మండల ప్రజలు.

# ప్రతిభావంతులైన యువతతోనే పటిష్టమైన ప్రజాస్వామ్యానికి పునాది

**యంగ్ లీడర్ షిప్ నైపుణ్యం ఆవిష్కరణలతో దేశ అభివృద్ధికి బాటలు డాక్టర్ రాజకుమార్**







**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** ప్రతిభావంతులైన యువతతోనే ప్రతిష్టమైన ప్రజాస్వామ్యానికి పునాది అని, యంగ్ లీడర్షిప్ నైపుణ్యం ఆవిష్కరణలతో దేశ అభివృద్ధికి బాటలు వేస్తుంది అని డాక్టర్ రాజ్ కుమార్ అన్నారు. యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ వన్ స్టాప్ సొల్యూషన్ ఫర్ యూత్ ఎన్జీవో ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో గురువారం 11వ సమావేశం స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ చావా రాజ్ కుమార్ మాట్లాడుతూ లీడ్ టుడే చేంజ్ టుమారో అనే లక్ష్యంతో ముందుకు సాగుతున్న సంస్థ, యువత కొత్త ఆలోచనలు చేయండి భావితరాలకు మార్గం వేయండి అని మీ ఆలోచనలు సకారం చేసే ఇది ఒక చర్చా వేదికగా మీ ముందు ఉంటుందని అన్నారు. యంగ్ ఇండియా యంగ్ లీడర్షిప్ కొత్త కొత్తగా ఆలోచించండి కొత్త ఆవిష్కరణ సృష్టించండి. మీ ఆశయానికి మేము దిక్సూచి అవుతాం అని యువతకు పిలుపునిచ్చారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు అసిస్టెంట్ ప్రొఫెసర్ సుధగాని మహేశ్వర్ గౌడ్ మాట్లాడుతూ దేశ జనాభాలో అత్యధిక భాగం యువతదే అన్నారు. యువశక్తి నవభారత్ నిర్మాణంలో కీలకమైన బలము యువతనే అన్నారు. యువత శక్తి నైపుణ్యాలు, సృజనాత్మకత దేశ పురోగతికి సమగ్ర అభివృద్ధికి దిక్సూచిగా నిలుస్తాయని అన్నారు. దేశ అభివృద్ధికి నవ కల్పనలు సృష్టించండి నవ భారతాన్ని నిర్మించాలని కోరారు. నవ భారత్ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ యువత ఆలోచించండి మీ శక్తితో అభివృద్ధి దేశ అభివృద్ధిని చాటండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ అంభోజు మల్లేశం జాయింట్ సెక్రెటరీ యేంపాల కొండల్ రెడ్డి, ట్రెజరీ వెంకట్ రాజు గౌడ్, జాయింట్ డైరెక్టర్ శ్రవణ్ కుమార్, గాజుల వెంకటేష్ గౌడ్, శ్రవణ్ రెడ్డి, సంపత్ కుమార్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు స్టే కాంగ్రెస్ నిర్లక్ష్యం ఫలితం

- **బీసీలను అడుగడుగునా మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం**
- **బిజెపి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. చిత్తశుద్ధి లేకుండా వ్యవహరించిన కాంగ్రెస్ బీసీలకు ఘోర అన్యాయం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఓట్ల రాజకీయాలు చేసి బీసీలను మోసం చేసింది. కోర్టులో సమర్థవంతంగా వ్యవహరించలేకపోవడం వల్లే ఈ పరిణామం చోటుచేసుకుంది. అంతర్గత కుమ్ములాటలు, పరస్పర విభేదాల కారణంగా బీసీల న్యాయం తారుమారైంది. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సందర్భంగా రాహుల్ గాంధీ చిత్తశుద్ధి లేకుండా, న్యాయపరమైన సమీక్షకు ఆ నిర్ణయం నిలుస్తుందా లేదా అన్న విషయంపై ఎటువంటి నిపుణుల సలహాలు తీసుకోకుండా కేవలం అమాయక బీసీల ఓట్ల కోసం రాజకీయ స్టంట్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ క్షమాపణ చెప్పాలి. రేవంత్ రెడ్డి అమాయక బీసీలను మోసం చేసి ఓట్లు వేయించుకొని ముఖ్యమంత్రిగా అయ్యారు. కాబట్టి ఆయనకు నైతికంగా ఆ పదవిలో కొనసాగే హక్కు లేదు. దేశంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ఓ రాజకీయ ప్రయోగశాలగా మార్చింది. మహారాష్ట్ర ఎన్నికల సమయంలో కులగణన, జనగణన పేరుతో ప్రజల ముందు గగ్గోలు పెట్టిన రాహుల్ గాంధీ, ఇప్పుడు బీహార్ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడిన వెంటనే తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల జీవో జారీ చేయడం కేవలం ఓట్ల రాజకీయాలే. కాంగ్రెస్ పార్టీ తెలంగాణను ప్రయోగశాలగా మార్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తోంది. దీని ఫలితంగా బీసీలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతోంది. బిజెపి ఎల్లప్పుడూ బీసీలకు న్యాయం జరిగేలా కట్టుబడి ఉంది, 42 శాతం రిజర్వేషన్ల సాధన కోసం నిబద్ధతతో పోరాడుతూనే ఉంటుంది. బీసీల హక్కులను రక్షించడం కాంగ్రెస్ బాధ్యత. బీసీలకు రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్దుకునే వరకు బిజెపి ఊరుకోబోదని, బీసీలకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తుంది.

# బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరామ్ వర్ధంతి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లాకమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు గందమల్ల లింగస్వామి అధ్యక్షతన బహుజన సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు కాన్షిరాం వర్ధంతి నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిలు మంచాల శ్రీకాంత్, , దయాకర్ మౌర్య హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ బహుజన సమాజ్ పార్టీ పుట్టిందే బీసీల కోసం పెట్టారన్నారు. ఇవాళ బీసీలకు వాటా దక్కింది అంటే అది కాన్షిరాం వల్లనే అన్నారు. ఓట్లు మావి సీట్లు మీవా అనే నినాదంతో ముందుకెళ్లి జిల్లాలో బహుజన సమాజ్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్లి విజయం సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బాసాని మహేందర్, జిల్లా అధ్యక్షులు గందమల్ల లింగస్వామి, సీనియర్ నాయకులు బట్టు రాంచంద్రయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు గుండు కృష్ణ గౌడ్, జిల్లా ఈసీ మెంబర్ వడ్డేపల్లి దాసు, కోయిగురి వెంకటేష్ యాదవ్, కొంగరి బాలరాజ్, సురుపంగా శ్రీకాంత్, అసెంబ్లీ బివిఎఫ్ కన్వీనర్ సిలువేరు మహేందర్, వలిగొండ మండల అధ్యక్షుడు సుక్క శ్రీకాంత్, భువనగిరి పట్టణ అధ్యక్షుడు బర్రె నగేష్, గోపి నరేందర్, మౌలానా, మురళి, అర్జున్, పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డును తలపిస్తున్న రైతు బజార్

- **రైతు బజార్లో కూరగాయలు కొనాలా వద్దా!**
- **రోగాలు కొని తెచ్చుకోవాలా..**
- **మున్సిపల్ పాలన అస్తవ్యస్తం**
- **కమిషనర్ ఇద్దరు సానిటరీ ఇన్స్పెక్టర్లు ఉన్న ఎక్కడి చెత్త అక్కడే**
- **జర మా ఆరోగ్యం గురించి పట్టించుకోండి సారు..**
- **కొంచం ఏసీల నుండి బయటకి రండి సారు జర్ర రైతు బజార్ సంగతి చూడుర్రి సారు**
- **మార్కెట్ చైర్మన్ ఎవరో తెలియని పరిస్థితి ఏనాడూ పట్టించుకోలేదు**



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని రైతు బజార్లో కూరగాయలు కొనటానికి వెళితే చెత్త చెదారం కూరగాయలు కొనుగోలు చేయటానికి వెళ్లి అక్కడే పడి ఉన్న కుళ్ళిపోయిన కూరగాయలతో రోగాలు కొని తెచ్చుకుంటున్న కొనుగోలు దారులు. గత కొన్ని రోజులుగా రైతు బజార్ ను పట్టించుకోవడం లేదు. చెత్త చెదారం కుళ్లిపోయిన కూరగాయలు బస్తాలు సంచులు ఇలా అన్ని వ్యాపారం చేసే వాళ్ళు అక్కడే పడేస్తున్నారు. రైతు బజార్ కి రావాలంటే ముక్కున వేలు వేసుకుంటున్నారు ప్రజలు. మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు వెంటనే అక్కడి నుండి చెత్తను తొలగించాలని కోరుతున్న ప్రజలు.

# ఉపేంద్ర చారి మృతి చాలా బాధాకరం

- **చిరుమర్తి లింగయ్య నకిరేకల్ మాజీ శాసనసభ్యులు**






**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** రామన్నపేట పోలీస్ స్టేషన్ నందు హెూంగార్డుగా విధులు నిర్వహిస్తున్న సిరిపురం గ్రామానికి చెందిన కూరెళ్ళ ఉపేందర్ చారి నేడు తెల్లవారుజామున డ్యూటీలో లారీ ఢీకొని మరణించగా వారి పార్థివ దేహాన్ని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రిలో సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. శోకసంద్రంలో ఉన్న ఉపేందర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యాన్ని కల్పించారు. ఘటన వివరాలను, ఉపేందర్ కుటుంబ పరిస్థితిని రాచకొండ సిపి సుధీర్ బాబు కి ఫోన్ లో వివరించారు, ఉపేందర్ కుటుంబ సభ్యులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశం కల్పించాలని కోరగా సిపి సుధీర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు... ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పోషబోయిన. మల్లేశం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాసులు గౌడ్ మాజీ ఎంపిటీసీలు సాల్వేరు అశోక్వేమవరం. సుధీర్ బాబు పున్న వెంకటేశం టిఆర్ఎస్ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు ఎస్కే చాంద్ సార్ కోనూరు ముత్తన్నకళ్లెం స్వామి నక్క నరేందర్చిప్పలపల్లి రవీంద్రబాబు ఆవుల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# ఆరు గాలం పని చేసిన తీరని రైతు బాధలు..

## - అలసిపోయి వడ్ల పైన సేద తీర్చుకుంటున్న కవడే లక్ష్మమ్మ....



**తొలి అక్షరం :వలిగొండ, అక్టోబర్, 09:** ఈ రోజు వలిగొండ లోని వడ్ల ను ఎండబోసి అలసిపోయి వడ్లపైనే పడుకున్నాది. ఇంకా వడ్ల కొనుగోలు కేంద్రాలు తొందరగా ఏర్పాటు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ ప్రభుత్వ మోసం...

- **బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి**



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 09:** బీసీ రిజర్వేషన్ల అంశంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం "బీసీ డిక్లరేషన్" పేరిట ప్రజలను మోసం చేస్తూ, కపటప్రేమతో బీసీలను వంచిస్తున్నదని ఆరోపించారు. 42 శాతం రిజర్వేషన్ హామీ ం అమలులో మోసం....అని అన్నారు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఘనంగా హామీ ఇచ్చింది. అయితే ఆ హామీని అమలు చేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ నేతలు పేర్కొన్నారు. 50% పరిమితి అడ్డంకి గురించి ముందే తెలుసు, అయినప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రజల ముందు అసాధ్యమైన వాగ్దానం ఇచ్చిందని ఆరోపించారు. రాజ్యాంగ సవరణ చేయకుండానే, లేదా 9వ షెడ్యూల్లో చేర్చకుండానే కేవలం అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై నెపం నెడుతుండడం డ్రామా మాత్రమే అని బీఆర్ఎస్ నేతలు వ్యాఖ్యానించారు. **రాష్ట్రపతికి బిల్లు పంపడం – రాజకీయ నాటకం** బీసీ రిజర్వేషన్లకు సంబంధించిన రెండు బిల్లులను రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం కోసం పంపడం కేవలం నాటకం అని బీఆర్ఎస్ పార్టీ వ్యాఖ్యానించింది. ఈ బిల్లులు సాంకేతికంగా ఆమోదం పొందవని తెలిసీ కాంగ్రెస్ ప్రభుత్వం ఈ చర్యకు పాల్పడిందని ఆరోపణలు వెల్లువెత్తాయి. **ఆర్డినెన్స్ ఎత్తుగడ – చట్టబద్ధత లేని నయవంచన** బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకురావాలని కాంగ్రెస్ ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయించడం తీవ్ర విమర్శలకు గురైంది. ఈ ఆర్డినెన్స్లు కోర్టుల్లో నిలబడవని తెలిసినా, బీసీలను తప్పుదోవ పట్టించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ నాటకం ఆడుతోందని మండిపడ్డారు. బీసీ సంఘాలు కూడా అదే అభిప్రాయం వ్యక్తం చేస్తూ, ఈ ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికలను వాయిదా వేయడానికి కాంగ్రెస్ కుట్ర పన్నిందని ఆరోపించారు. కులగణనపై అపనమ్మకం పారదర్శకత లేకపోవడం...కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన బీసీ కులగణన పై ప్రతిపక్షాలు అనుమానాలు వ్యక్తం చేశాయి. ఈ సర్వే అసంపూర్తిగా, లోపభూయిష్టంగా ఉందని, ప్రజల ముందు నివేదికను బహిరంగం చేయకపోవడం వల్ల కాంగ్రెస్ నిజమైన ఉద్దేశ్యం సందేహాస్పదంగా ఉందని పేర్కొన్నారు ,రాజకీయ నాటకం – ఓటు బ్యాంకు రాజకీయంలిబీఆర్ఎస్ నేతలు, బీసీ సంఘాలు మరియు ప్రతిపక్షాలు ఒకే స్వరంతో వ్యాఖ్యానిస్తున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలతో నయవంచన చేస్తోంది. ఓటు బ్యాంకు కోసం మాత్రమే రిజర్వేషన్ హామీ ఇచ్చింది. అమలు చేయడం చేతకాని దద్దమ్మ ప్రభుత్వం ఇది."ఇప్పటికైనా బీసీ లందరు కాంగ్రెస్ కుట్రలను, డ్రామాలను అర్థం చేసుకునితమ హక్కుల కోసం నిజమైన పోరాటం ప్రారంభించాలి" అని పిలుపునిచ్చారు.

# బీసీలను మోసం చేస్తున్న కాంగ్రెస్: 42% రిజర్వేషన్ రాజకీయ డ్రామా"

**బీసీ నాయకుడు తాడూరి సంపత్ ఫైర్**

**స్థానిక ఎన్నికల్లో 42% హామీని అమలు చేయకపోవడం బీసీలకు విపత్తు**

**అసెంబ్లీ తీర్మానం, రాష్ట్రపతికి బిల్లు పంపడం ం కేవలం రాజకీయ నాటకం**

**ఆర్డినెన్స్ తీసుకోవడం చట్టబద్ధతకు విరుద్ధంబీ బీసీలను తప్పుదారి పట్టించడం**

**లోపభూయిష్టమైన కులగణన, పారదర్శకతలేకపోవడం . బీసీలకు నిజమైన పోరాటం అవసరం**



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 8:** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసిస్తోంది అని బీసీ నేత తాడూరి సంపత్ తేల్చిచెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ హామీ ఇచ్చి, దాన్ని అమల్లోకి రాకుండా వదిలేయడం ప్రభుత్వ నిర్లక్షాన్ని చూపుతున్నదని ఆయన తెలిపారు. తాడూరి సంపత్ పేర్కొన్నారు: "50% పరిమితి తెలిసి ఉండి కూడా అసాధ్యమైన హామీని ప్రజల ముందు పెట్టడం అది న్యాయం కాదు. రాజ్యాంగ సవరణ లేకుండా, 9వ షెడ్యూల్లో చేర్చకుండానే అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రంపై ఒత్తిడి చేయడం కేవలం రాజకీయ డ్రామా మాత్రమే."బీసీ రిజర్వేషన్ల రెండు బిల్లులను రాష్ట్రపతికి పంపడం కేవలం నాటకం అని బీఆర్ఎస్ పార్టీ కూడా విమర్శించింది. సాంకేతికంగా ఆ బిల్లులు నిలబడవని తెలుసుకున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం చెక్కని రాజకీయలాడికలో పడినట్టే అని అన్నారు. ఇంకా, బీసీ రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ తీసుకోవడం చట్టబద్ధం కాదని, కోర్టులో నిలబడకపోవడం తెలిసి కూడా ఇది బీసీలను తప్పుదారి పట్టించడానికి ఒక కుట్ర అని బీసీ సంఘాలు తెలిపాయి. కులగణన సర్వేలో లోపాలు, పారదర్శకత లేకపోవడం కూడా విమర్శకు కారణం. "ఇది ఓటు-బ్యాంక్ రాజకీయం మాత్రమే, నిజమైన సంకల్పం లేదు," అని వారు చెప్పారు. తాడూరి సంపత్ చివరగా పిలుపునిచ్చారు: "ఇప్పటికైనా బీసీలు తమ హక్కుల కోసం నిజమైన పోరాటాన్ని ప్రారంభించాలి. రాజకీయ నాటకాలకు లోనవద్దు."

# విద్యుత్ షాక్తో యువకుడి మృతి

**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 09:** విద్యుత్ షాక్తో యువకుడు మృతి చెందిన ఘటనములుగు జిల్లా గోవిందరావుపేట మండలంలో జరిగింది. స్థానికుల వివరాలు.. పస్రా గ్రామంలోని ఓ రైస్ మిల్లు నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో ఉత్తర ప్రదేశ్కు చెందిన బహుగుడా యాదవ్ (20) అనే వ్యక్తికి వెల్డింగ్ చేస్తున్న క్రమంలో విద్యుత్ షాక్ తగిలింది. తోటి కార్మికులు స్పందించి వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

# వలిగొండకి సివిల్ సప్లై ఆఫీసర్ చౌహాన్






**తొలి అక్షరం :వలిగొండ అక్టోబర్, 09:** ఈరోజు వలిగొండ కు విసిటింగ్ లో భాగంగా సివిల్ సప్లై ఆఫీసర్, డిఎస్ చౌహాన్ గారు వలిగొండ మార్కెట్ యార్డ్ ని క్షుణ్ణంగా పరిశీలించారు, వడ్ల కొనుగోలు కేంద్రాలను, మరియు అవి ఒడ్లు రకాలను అడిగి తెలుసుకున్నారు అవి పండే విధానాలను రైతులను అడిగి తెలుసుకున్నారు వడ్లను చేతులో వేసుకొని చేతులను బాగా జోడించి వడ్ల యొక్క తేమశాతాన్ని చూశారు.

# ఉపేంద్ర చారి కుటుంబానికి అండగా ఉంటా...

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**





**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** నిన్న రాత్రి ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామన్నపేట మండలం సిరిపురం గ్రామానికి చెందిన కూరెళ్ల ఉపేందర్ (హెూంగార్డ్) మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన.,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఉపేందర్ కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో బొడ్డు సురేందర్రావు శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు

# పోక్సో కేసులో ఒకరికి జీవిత ఖైదు




**తొలి అక్షరం/ ములుగు అక్టోబర్ 09 :** పొక్సో కేసులో ఒకరికి జీవిత కైదు విధించినట్లు ములుగు ఎస్పీ శబరీశ్ గురువారం ప్రకటనలో తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాలు.. ఏటూరు నాగారానికి చెందిన నిందితుడు మంతెన రామయ్యపై నమోదు చేసిన పొక్సో కేసు నేరం నిరూపితమైంది. ఈ మేరకు కోర్టు జీవిత ఖైదు, 20 ఏళ్ల కఠిన కారాగార జైలు శిక్షతోపాటు రూ.12 వేల జరిమానా విధించింది. అదే విధంగా బాధితురాలికి రూ. 10 లక్షల నష్టపరిహారం అందించాలని కోర్టు తీర్పు ఇచ్చినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

# తక్షణమే వేతనాలు చెల్లించాలి'



**తొలి అక్షరం/ములుగు అక్టోబర్ 09:** ములుగు జిల్లాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలు, జాకారం, ఏటూరునాగారం బాలుర, ములుగు బాలికల భోధన సిబ్బంది, పార్ట్ టైం టీచర్స్ గత 3 నెలలుగా వేతనాలు రాక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.తాము రెగ్యులర్ అధ్యాపకులతో సమానంగా బోధన, బోధనేతర విధులను తక్కువ వేతనంతో నిర్వహిస్తున్నామని వాపోయారు. మూడు నెలల వేతనాలు తక్షణమే చెల్లించాలని ములుగు డీసీవో వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి సభ్యులు



**తొలి అక్షరం/రామన్నపేట అక్టోబర్ 9:** రామన్నపేట మండల కేంద్రానికి చెందిన రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్ కుమారుని రిసెప్షన్ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను రామన్నపేట నియోజకవర్గ సాధన సమితి సభ్యులు ఆశీర్వదించినారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బొడ్డుపల్లి లింగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ లు ఎర్ర రమేష్ గౌడ్ కోనూరు కృష్ణ గౌడ్ గంగపురం వెంకటయ్య పెండెం రవీందర్ ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షులు నోముల శంకర్ వివేకానంద విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు తిరుపుడు మల్లికార్జున్ ఎండి ఇమామ్ సాబ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ 'దగా వారసత్వం'పై బీఆర్ఎస్ 'మీ 420 హామీలు నెరవేరే వరకు ఈ యుద్ధం

**మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్**

**బాకీ కార్డ్' కాదు... ఇది కాంగ్రెస్ 'దగా చార్జిషీట్': ఎన్నికల మోసంపై ఇంటింటికీ దండయాత్ర**

**రూ. 2 లక్షల రుణమాఫీ బూటకం: రైతులకు న్యాయం జరగకుంటే ప్రగతి భవన్ ముట్టడిస్తాం!**

**తులం బంగారం, 2,500 గ్యారంటీలు ఏమైనట్టు?: మహిళా లోకాన్ని మోసం చేసిన ప్రభుత్వంపై శంకర్ నాయక్ నిప్పులు**

**స్థానిక ఎన్నికల పోరుకు రణభేరి: రాష్ట్రంలో కాంగ్రెస్ వ్యతిరేక పవనాలు మొదలైనవి**

**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో తొర్రూరు ప్రతినిధి(సాంబ పస్తం),అక్టోబర్9:** రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు సహా 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పార్టీ తీవ్ర స్థాయిలో మండిపడింది. ఈ వైఫల్యాలపై



యుద్ధ శంఖాన్ని పూరిస్తూ, ఆ హామీలు నెరవేరే వరకు ప్రభుత్వంపై తమ పోరాటం పగబట్టి నిప్పులా కొనసాగుతుందని మాజీ శాసనసభ్యులు బానోతు శంకర్ నాయక్ సవాల్ విసిరారు.గురువారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, కాంగ్రెస్ హామీల అమలు తీరును ప్రశ్నిస్తూ రూపొందించిన 'కాంగ్రెస్ బాకీ కార్డ్'ను పంపిణీ చేసి, మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని, ప్రజలలో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు అనంతరం ఆయన మాట్లాడుతూ... స్థానిక ఎన్నికల బరిలో బీఆర్ఎస్ కార్యకర్తలు ఉరకలేస్తున్నారని, గ్రామ గ్రామాన కాంగ్రెస్ పట్ల తీవ్ర వ్యతిరేకత మొదలైందని స్పష్టం చేశారు. ముఖ్యంగా, రైతులకు సంబంధించిన హామీలపై శంకర్ నాయక్ పెను ప్రకంపనలు సృష్టించారు.**రైతులకు ద్రోహం: రుణమాఫీ, రైతు బంధుపై నిలదీత** "100 రోజుల్లో ఏకకాలంలో ప్రతి రైతుకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పి, నాలుగు వందల రోజులు దాటినా కేవలం 13 వేల కోట్ల రుణమాఫీ మాత్రమే చేశారు. ఇది రైతులకు చేసిన ద్రోహం కాదా?" అని ఆయన నిలదీశారు. రైతు బంధు క్రింద ఎకరాకు రూ. 15 వేలు ఇస్తామన్న హామీ ఎక్కడికి పోయిందని, గడిచిన 22 నెలల్లో ఒకసారి రైతు భరోసా నిధులు ఎగ్గొట్టి, అరకొరగా వేయడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.**మహిళల పట్ల మోసం: బంగారం హామీ ఏమైంది?** అంతేకాక, కల్యాణలక్ష్మి క్రింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పి మోసం చేసిందని, మహిళలకు నెలకు రూ. 2500 మరియు ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తామన్న హామీని గాలికి వదిలేశారని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం యువతను, మహిళలను దగా చేసిందని విమర్శించారు.పాల్గొన్న ముఖ్య నాయకులు: ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పరిపాటి వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మాజీ ఎంపీపీ మాధవి, మాజీ ఎంపీటీసీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు బత్తిని అనిల్, భీముడు, మండల యూత్ అధ్యక్షులు హెచ్ అశ్విన్, పట్టణ అధ్యక్షులు గొట్టుముక్కల ఆది రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ బొజ్జ్య నాయక్ తో పాటు బిక్కు నాయక్, బొల్లు మురళి, పాశం రమేష్, పులి రామచంద్రు, ఎండి రెహమాన్, కారం ప్రశాంత్, మధుకర్, అచ్చు నాయక్, బోల్లపల్లి శ్రీను, భూక్య శ్రీను, మస్కపురి రమేష్, ఎడ్ల మహేష్, మంగీలాల్, యశోద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం బాకీ పడింది

**మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్**

**షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేసిన బీఆర్ఎస్ నేతలు**

**కేసీఆర్ అన్ని పథకాలను అందిస్తే రేవంత్ రెడ్డి దొంగ మాటలు చెప్పి మోసం చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన మహిళలు**

**రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగా హెచ్చరించిన మహిళలు**

**కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన**




**తొలి అక్షరం/షాద్ నగర్, అక్టోబర్ 09:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి బాకీ పడిందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ బాకీ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా షాద్ నగర్ మున్సిపాలిటీ ఫరూఖ్ నగర్ లో స్వయంగా ప్రజలతో మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా? లేదా? అనే విషయాలను క్షేత్రస్థాయిలో తెలుసుకున్న అనంతరం మాట్లాడారు. వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాటను మర్చిపోయిందని విమర్శించారు. ఉచిత బస్సు మినహా ఏ పథకం కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయారని, పేద ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం ఎదురు చూస్తున్నారని చెప్పారు. సాధారణ కుటుంబానికి సైతం కాంగ్రెస్ ప్రభుత్వం వేల రూపాయలు బాకీ పడిందని, కాంగ్రెస్ చేతిలో మోసపోయామని పేద ప్రజలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. ఇందులో భాగంగానే 4000 పింఛన్లు, రాయితీ సిలిండర్లు, గృహ జ్యోతి విద్యుత్తు, రైతు కూలీలకు 12,000, మహిళలకు 2500, విద్యార్థులు విద్యార్థినీలకు స్కూటీలు, రైతు భరోసా నిధులు, రైతు రుణమాఫీ, బతుకమ్మ చీరల పంపిణీ వంటి ఎన్నో పథకాలు అమలు చేయడం లేదని ప్రజలు బహిరంగంగానే కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోస్తున్నారని చెప్పారు. అంజయ్య యాదవ్ ముందే పలువురు మహిళలు, వృద్ధులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శిస్తూ తిట్ల దండకాన్ని వల్లించారు. మోసపోయి ఓటు వేశామని, మరోసారి ఓట్ల కోసం వస్తే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతామని బహిరంగంగానే మహిళలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెబితే ఉన్న ఇల్లును కులాకొట్టుకున్నామని, ఇప్పుడు ఎవరు పట్టించుకోవడంలేదని ఓ మహిళా వాపోయింది. గృహ జ్యోతి ద్వారా జీరో బిల్లు రావడం లేదని, మా కుటుంబం అత్యంత పేదరికంలో ఉందని ఓ వృద్ధురాలు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. పండుగ పూట ఒక్క బతుకమ్మ చీర కూడా ఇవ్వలేదని, కేసీఆర్ ఉన్నప్పుడు నాలుగైదు రోజుల ముందే ఇంటింటికి చీరలు ఇచ్చిండని గుర్తు చేశారు. మా కూతురు పెళ్లి అయి ఆరు నెలలు గడిచిన ఇప్పటికీ తులం బంగారం ఊసే లేదని, మాకు బంగారం ఇస్తాడని నమ్మకమే లేదని ఓ మహిళ వాపోయింది. ఇలా అడుగడుగునా ప్రజలందరూ కాంగ్రెస్ ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు. ప్రజల ఆవేదనను గ్రహించిన అంజయ్య యాదవ్ ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, సీనియర్ నాయకులు వంకాయల నారాయణరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ నరేందర్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు నటరాజ్, మండల అధ్యక్షులు నటరాజ్, మాజీ కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, యుగంధర్, వెంకట్రాంరెడ్డి, కౌసల్య శంకర్, చిన్న యాదగిరి, నాయకులు దేవేందర్ యాదవ్, కోస్గి శ్రీను, రవి యాదవ్, గోపాల్ గౌడ్, నందిగామ శ్రీను, భిక్షపతి, బిలాల్, రాం చందర్, గుండు అశోక్, సాధక్, మహమూద్, నార్ల శ్రీనివాస్, సంజు నాయక్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలకు నిలయంగా మారిన లింక్ రోడ్డు



• సింగిల్ రోడ్డుపై గుబురు చెట్లు

**తొలి అక్షరం/మాడుగులపల్లి,అక్టోబర్9:** మాడుగులపల్లి మండల పరిధిలోని కుక్కడం నుండి తోపుచర్ల వైపు వెళ్లే లింక్ రోడ్డు, రోడ్డుకు ఇరువైపులా విపరీతంగా పెరిగిన గుబురు చెట్లు కారణంగా వాహనదారులకు పెద్ద ప్రమాదకరంగా మారింది. ఇది కేవలం వాహనదారులకే కాక, ఈ మార్గంలో తరచూ ప్రయాణించే విద్యార్థులకు, స్కూల్ బస్సులకు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.**ప్రమాదాలకు కారణాలు దృశ్యం అడ్డుకోవడం:** ఈ లింక్ రోడ్డు దాదాపు 14 కిలోమీటర్ల దూరం (కుక్కడం నుండి బొమ్మకల్లు గ్రామం వరకు) పలు మూల మలుపులను కలిగి ఉంది. ఈ మలుపుల వద్ద గుబురుగా పెరిగిన కంప చెట్లు ఉండటం వల్ల ఎదురుగా వస్తున్న వాహనాలు అస్సలు కనిపించడం లేదు.**ప్రమాద భయం:** రోడ్డు మార్గంలో వచ్చిపోయే వాహనాలు ఒకదానికొకటి కనిపించకపోవడంతో వాహనదారులు ఎప్పుడూ భయాందోళనలకు గురవుతున్నారు.ఈ కారణంగా గతంలో అనేక ప్రమాదాలు చోటుచేసుకుని, వాహనదారులు గాయాల పాలైన సంఘటనలు కూడా ఉన్నాయి.స్కూల్ బస్సుల ఇబ్బందులు: ముఖ్యంగా స్కూల్ సమయాల్లో, స్కూల్ బస్సులు ఇరుకైన రోడ్డుపై ఇతర వాహనాలకు సైడ్ ఇవ్వడానికి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నాయి.బస్సులలో ప్రయాణించే చిన్న పిల్లలు సైతం ఈ పరిస్థితి చూసి భయపడుతున్నారు.**అధికారుల నిర్లక్ష్యంపై విమర్శలు:** సింగిల్ రోడ్డు కావడంతో పాటు, ఇరువైపులా చెట్లు పెరిగిపోవడం వల్ల రోడ్డు మరింత ఇరుకుగా మారి ప్రమాదాలకు నిలయంగా మారింది. గతంలో ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ, సంబంధిత అధికారులు ఇప్పటికీ ఈ సమస్యను పట్టించుకోకపోవడంపై వాహనదారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.వాహనదారులు



మరియు స్కూల్ పిల్లల తల్లిదండ్రులు తక్షణమే సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్న గుబురు చెట్లను, కంప చెట్లను తొలగించి, రోడ్డును సురక్షితంగా మార్చాలని కోరుకుంటున్నారు.

# కాంగ్రెస్ బీసీ రిజర్వేషన్లపై అవలంబిస్తున్న చర్య ... అడ్డకత్తెరలో పడ్డ పోకచెక్కల లాంటిది!

డా. నలమాస శ్రీకాంత్ గౌడ్ (తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి)

బీసీ బిడ్డల ఓట్లతో అధికారంలోకి వచ్చి హామీ విస్మరించిన కాంగ్రెస్

రాజ్యాంగబద్ధమైన రిజర్వేషన్ల కోసం మొదటి నుంచి పోరాటం చేస్తోన్న తెలంగాణ జాగృతి

ట్రిపుల్ టెస్ట్, ఇంపిరియల్ డేటా లాంటి అంశాలపై చట్టపరమైన అవగాహన లేకుండానే నిర్ణయాలు

బీసీలను మోసం చేసిన రేవంత్ సర్కార్‌పై జాగృతి కార్యాచరణకు సన్నాహాలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి అక్టోబర్ 8:** బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న చర్య అడ్డకత్తెరలో పడ్డ పోకచెక్కల లాంటిదని తెలంగాణ జాగృతి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ మండిపడ్డారు. ఈరోజు ఒక ప్రకటనలో మాట్లాడిన ఆయన, "తెలంగాణ రాష్ట్రంలో అధికారం కోసం నానా మాయ మాటలు చెప్పిన కాంగ్రెస్ పార్టీ, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట బీసీ బిడ్డల ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీని నిలబెట్టలేకపోయింది" అని తీవ్రంగా విమర్శించారు. 2019లోనే ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లతో మొత్తం రిజర్వేషన్లు 60 శాతానికి చేరిన విషయాన్ని గుర్తుచేస్తూ, "కాంగ్రెస్ పార్టీకి ఇలాంటి చట్టపరమైన అంశాలు తెలిసి ఉండి కూడా ప్రజలను తప్పుదారి పట్టించడం దారుణం" అని అన్నారు. తెలంగాణ జాగృతి మొదటి రోజు నుంచే రాజ్యాంగబద్ధంగా బీసీలకు రావాల్సిన వాటా కోసం పోరాటం చేస్తోందని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. "ట్రిపుల్ టెస్ట్ నిబంధనలు, ఇంపిరియల్ డేటా చట్టబద్ధత, 50 శాతం రిజర్వేషన్ పరిమితి, ప్రజాప్రతినిధ్య హక్కులు ు ఇవన్నీ గతంలో కే. కృష్ణమూర్తి వర్సెస్ స్టేట్ ఆఫ్ కర్ణాటక కేసు, ఇంద్రా సహాని తీర్పుల్లో స్పష్టంగా పేర్కొన్న అంశాలు. వాటిని పట్టించుకోకుండా ప్రభుత్వం తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్లే ఈ సమస్యలు వచ్చాయి" అని అన్నారు. "మేము చేశాం కానీ కోర్టులు ఆపేశాయి" అని చెప్పి కాంగ్రెస్ మళ్లీ బీసీలను మోసం చేయడం దుర్మార్గం అని ఆయన వ్యాఖ్యానించారు. "ఇది అంతా ప్రీ-ప్లాన్డ్ డ్రామా. ఒకవైపు బీసీలను వంచిస్తూ మరోవైపు కేసులు వేయించినది రేవంత్ సర్కార్‌నే" అని ధ్వజమెత్తారు. ఈ అంశంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత తో చర్చించి త్వరలో కార్యాచరణ ప్రణాళికను ప్రకటిస్తాం అని డా. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.

# 42శాతం బిసి రిజర్వేషన్లపై హైకోర్టు స్టే సబబు కాదు

- బహుజన సమాజాన్ని అణిచివేసేందుకు అగ్రవర్ణ ఆదిపత్యాల కులాల కుట్రలు
- 10శాతం ఈడబ్ల్యుయస్ రిజర్వేషన్ కోటాతో 60శాతం సుప్రీంకోర్టు సీలింగ్ దాట లేదా
- సమాజంలో 60 శాతం బిసిలు ఉండి 42శాతం రిజర్వేషన్లపై ఎందుకు ఈ కుట్రలు
- సర్వాయిపాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము వ్యవస్థాపక అధ్యక్షుడు జక్కే వీరస్వామిగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** తెలంగాణ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలను78 ఏళ్లుగా అన్ని రంగాల్లో అణిచివేతకు గురి చేస్తూ విద్య వైద్య ఉద్యోగం ఉపాధి రంగాలతో పాటు రాజకీయ రంగంలో జనాభా నిష్పత్తి ప్రకారం వనరులు రాకుండా రాజకీయ అధికారం లేకుండా స్వతంత్ర భారత దేశంలో అణిచివేసేందుకు కొనసాగుతున్న కుట్రలో భాగమే అని బీసీ కులాల పోరాటాల ఫలితంగా 42 శాతం తో బిసిలకు రాష్ట ప్రభుత్వం స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ తెచ్చిందని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘము రాష్ట వ్యవస్థాపక అధ్యక్షులు జక్కే వీరస్వామిగౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ అన్నారు. గురువారం రోజు రాష్ట హైకోర్టు ఇచ్చిన తీర్పు చూస్తే బీసీ రిజర్వేషన్ పై జిఓ ఇచ్చింది రెడ్డి ప్రభుత్వం. అడ్డుకుంటుంది రెడ్డి జాగృతి అనేది స్పష్టంగా అర్ధం అవుతుందని ఇప్పటికైనా ఈ అగ్రవర్ణ పార్టీలకు చెంచాలుగా మారిన కొందరు బీసీ నాయకులు సోయి తెచ్చుకోవాలని వీరస్వామిగౌడ్ అన్నారు. రాష్ట ప్రభుత్వం జివో 9ని తెచ్చిన అది నిలబడదు అని రాజకీయ పునరేకీకరణ ద్వారా మాత్రమే సాధ్యం అని తెలిసిన కాలయాపన చేస్తూ అట్టి రిజర్వేషన్ పై హైకోర్టులో స్టే రావడానికి కారణం పాలక కాంగ్రెస్ తో పాటు ఈ దోపిడీ అగ్రవర్ణ ఆధిపత్య పార్టీ లైన బీజేపీ బిఆర్ఎస్ పార్టీల పాత్ర ఉందని ఇది బహుజన బీసీ సమాజం యొక్క ఆత్మగౌరవంపై సాగుతున్న దాడి అని జక్కే వీరస్వామిగౌడ్ మండి పడ్డారు. బిసి రిజర్వేషన్ 42శాతం రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ లో చేర్చితేనె రక్షణ ఉంటుందంని తెలిసిన ఈ దోపిడీ అగ్రవర్ణ పాలక ప్రతిపక్ష పార్టీలకు చీమ కుట్టినట్లుగా లేకుండా వ్యవహారించాయని ఈ కుట్రల ఫలితమే హైకోర్టు స్టే అని అందుకే రాబోయే రోజుల్లో బీసీ సమాజం ఈ అగ్రవర్ణ పార్టీల కుట్రలు తెలుసుకొని ఆ పార్టీల జెండాలు మోస్తు జై కొట్టటం మానుకోవాలని వీరస్వామిగౌడ్ విశ్వనాథం గౌడ్ లు అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరికలు





**తొలి అక్షరం/దంతాలపల్లి అక్టోబర్ 09:** దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన విద్యావేత్త సామాజి కవేత్త సేను రాజేష్ గారు దంతాలపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో మాజీ మంత్రివర్యులు డి ఎస్ రెడ్యా నాయక్ గారు కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలో ఆహ్వానించారు రెడ్యా నాయక్ గారు మాట్లాడుతూ సే ను రాజేష్ బి ఆర్ ఎస్ పార్టీలోకి రావడం మరింత బలం చేకూర్చింది అని తెలిపారు రాజేష్ గారితో పాటు వివిధ పార్టీల నుండి కార్యకర్తలు బి ఆర్ ఎస్ పార్టీలో జాయిన్ అయ్యారు అదేవిధంగా సేను రాజేష్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి నా వంతు కృషి తప్పకుండా ఉంటుంది అని తెలిపారు పార్టీ జాయినింగ్ కి సహకరించిన దంతాలపల్లి మాజీ సర్పంచ్ నాయిని శ్రీనివాస్ రెడ్డి మాజీ ఎంపిటిసి కిషోర్ మరియు బిఆర్ఎస్ నాయకులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు

# బిఆర్ఎస్ పల్లెర్ల గ్రామ శాఖ సమావేశం

- గ్రామ శాఖ అధ్యక్షుడు సామ నరేందర్ రెడ్డి



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి బ్యూరో, అక్టోబరు 09:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల పల్లెర్ల గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో తాజామాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి మాట్లాడుతూ జడ్పీటీసీ , ఎంపీటీసీ , సర్పంచ్ , వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని కార్యకర్తలను కోరారు . ప్రతి కార్యకర్త బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కోరారు. సమావేశం అనంతరం బిఆర్ఎస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి నోముల వెంకటమ్మ మల్లయ్య గౌడ్ దంపతులను సన్మానించారు . ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షురాలు నాయిని శశికళ నర్సింహారెడ్డి , మాజీ ఎంపీటీసీ సభ్యురాలు మేడి లక్ష్మీ రామ లక్ష్మయ్య , బిఆర్ఎస్ గ్రామశాఖ మాజీ అధ్యక్షులు నిమ్మరెడ్డి నరేందర్ రెడ్డి , బిఆర్ఎస్ నాయకులు , బిఆర్ఎస్ యువజన , బీసీ , విద్యార్థి విభాగం నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# 5 సం.లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

- జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య




**తొలి అక్షరం/హన్మకొండ,అక్టోబర్ 09:** కేంద్ర, రాష్ట్ర ఆరోగ్యశాఖ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ సూచనలకు అనుగుణంగా ఈ నెల 12 ఆదివారం రోజు అప్పుడే పుట్టిన పాప నుంచి 5 ఏళ్లలోపు చిన్నారులకు తల్లి దండ్రుల బాధ్యత తీసుకొని పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి.. పోలియో నిర్మూలనకు సహకరించాలని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బారతదేశం లో గత 14 సంవత్సరంల నుండి పోలియో కేసు నమోదు కానప్పటికీ రాష్ట్రంలోని పట్టణ జనాభా అధికంగా ఉన్న హనుమకొండ జిల్లాతో పాటు మొత్తం ఐదు జిల్లాలలో ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని 12న జిల్లాలో 0 నుండి 5 సంవత్సరాల వయసు గల (84301) పిల్లలకు పోలియో చుక్కలు వేసేందుకు (472) బూతులు (17) బస్టాండ్లు, రైల్వే స్టేషన్ లాంటిట్రాన్సిట్ పాయింట్లు మొబైల్ బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఇమునైజేషన్ అధికారి డాక్టర్ ఏ మహేందర్ ఈ కార్యక్రమాన్ని పర్య వేక్షిస్తున్నారని జిల్లాకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ తయారు చేశారని ఆయన అన్నారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం జూమ్ ద్వారా వైద్యాధికారులు, సూపర్వైజర్స్ తో డీఎంహెచో, డీఐఓ సమావేశం నిర్వహించారు.

# ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ అనే నానుడే రేవంత్ రెడ్డి ఫార్ములా ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**తొలి అక్షరం/సంగారెడ్డి,అక్టోబర్ 09 :** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన సిద్ధంగా ఉండాలని సంగారెడ్డి బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బి ఆర్ ఎస్ నేతలు ఎమ్మెల్యే ను కలసి తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. స్థానిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ స్థానా ల్లో పార్టీ పరంగా బలమైన అభ్యర్థులను నిలబెట్టి గెలిపించుకోవడంతో పాటు జెడ్పీలను సైతం కైవసం చేసుకోవాలని సూచించారు. స్థానిక సంస్థలు నిర్వహించడంలో ఆపరేషన్ సక్సెస్ పేషంట్ డెడ్ రేవంత్ ఫార్ములా ఇదే అని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో లో కంది మండల బి ఆర్ ఎస్ పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ ఐఏఎస్ అధికారి ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ...





**తొలి అక్షరం/రేగొండ, అక్టోబర్ 09:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఈరోజు ఐ ఏ ఎస్ సెంట్రల్ అధికారి శ్రీమతి పౌసమి బసు సందర్శించి .గర్భిణీ స్త్రీలు ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయ్యేవిధంగా చూడాలని ఆదేశించారు. పిల్లలకు పోలియో టీకాలు. క్షయ వ్యాధి కుష్టి వ్యాధి గ్రస్తులకు ప్రతి నెల మందులు ఇచ్చే విధంగా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. వారి వెంట జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా వైద్యాధికారి అడిషనల్ కలెక్టర్ డాక్టర్ హిమబిందు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# రేపు డయల్ యువర్ డిఎం



**తొలి అక్షరం/ఖమ్మం, అక్టోబర్ 9:** ఖమ్మం డిపో పరిధిలో ప్రయాణికుల సమస్యలు, సూచనలు తెలుసుకొనుట కొరకు అక్టోబర్ 10, 2025 శుక్రవారం నాడు డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు టిజిఎస్ ఆర్టిసి ఖమ్మం డిపో మేనేజర్ శివప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమం సాయంత్రం 3.00 గంటల నుండి 4.00 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రయాణికులు 9959225958 నంబర్ కు ఫోన్ చేసి సమస్యలను/సూచనలను తెలియజేయ వలసినదిగా కోరారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# నాపై దాడి నాటకం కాదు..

## నిజంగానే జరిగింది: సైఫ్ అలీఖాన్



బాలీవుడ్ ప్రముఖ నటుడు సైఫ్ అలీఖాన్, తనపై ఈ ఏడాది జనవరిలో జరిగిన దాడి ఘటనపై తాజాగా స్పందించారు. ఆ దాడిని కొందరు ఒక నాటకంగా ప్రచారం చేయడం తనను తీవ్రంగా బాధించిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొన్నిసార్లు వాస్తవాలను కూడా జనం నమ్మరని, మనం అలాంటి సమాజంలో జీవిస్తున్నామని అన్నారు.

ఇటీవల ఓ టాక్ షోలో పాల్గొన్న సైఫ్ ఈ విషయంపై మాట్లాడుతూ, "ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ అయినప్పుడు నేను నడుచుకుంటూ బయటకు వచ్చాను. అంబులెన్స్ లేదా వీల్‌చైర్‌లో కనిపిస్తే నాకేదో తీవ్రమైన గాయాలయ్యాయని అభిమానులు కంగారుపడతారని భావించాను. నేను బాగానే ఉన్నానని వారికి భరోసా ఇవ్వడానికే అలా చేశాను. కానీ, కొందరు దీన్ని తప్పుగా అర్థం చేసుకున్నారు. అసలు దాడే జరగలేదని, ఇదంతా కేవలం ఒక నాటకమని ప్రచారం చేశారు. కానీ నా గాయాలు, నా పరిస్థితి పూర్తిగా నిజం" అని వివరించారు.ఈ ఏడాది జనవరి 16న సైఫ్‌పై ఓ దుండగుడు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ముంబయి పోలీసులు... బంగ్లాదేశ్‌కు చెందిన మహ్మద్ షరీఫుల్ ఇస్లాం షెహజాద్ అనే వ్యక్తిని అరెస్ట్ చేశారు. కేవలం రూ.30 వేల కోసమే అతను ఈ దాడికి పాల్పడినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. వారం రోజుల చికిత్స అనంతరం సైఫ్ కోలుకున్నారు. ఈ ఘటన తన జీవితంలో ఒక తీవ్రమైన అనుభవమని, మీడియా, అభిమానుల స్పందన కూడా తనకు ఒక పాఠం నేర్పిందని సైఫ్ పేర్కొన్నారు.

# త్రివిక్రమ్-వెంకీ కాంబో

# హర్షవర్ధన్ రామేశ్వర్ మ్యూజిక్





నువ్వు నాకు నచ్చావ్ సినిమా తర్వాత వెంకటేశ్ , త్రివిక్రమ్ శ్రీనివాస్ క్రేజీ కాంబోలో ఫుల్ లెంగ్త్ సినిమా రాబోతుందని తెలిసిందే. ఇటీవలే గ్రాండ్‌గా లాంచ్ అయిన ఈ మూవీ త్వరలోనె సెట్స్‌పైకి వెళ్లనుంది. అయితే కొన్నాళ్లుగా సినిమాకు మ్యూజిక్ డైరెక్టర్లుగా రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్, ఎస్ థమన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. కానీ త్రివిక్రమ్ మాత్రం ఈ సారి రెగ్యులర్ మ్యూజిక్ కంపోజర్లు కాకుండా కాస్త రూటు మార్చబోతున్నాడట. ఈ చిత్రం కోసం మ్యూజిక్ లవర్స్‌కు మరింత నయా ఫీల్ అందించేందుకు యానిమల్ కంపోజర్‌ను తెరపైకి తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాడని వార్తలు వస్తున్నాయి. తాజా టాక్ ప్రకారం ఈ చిత్రానికి హర్షవర్ధన్ రామేశ్వర్ పేరును పరిగణనలోకి తీసుకుంటున్నాడని ఫిలింనగర్ సర్కిల్ ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా మూవీ లవర్స్‌ను ఎంటర్‌టైన్ చేసేలా ఆల్బమ్‌ను ఎ÷-లాన్ చేస్తున్నట్టు తాజా వార్తలు హింట్ ఇచ్చేస్తున్నాయి. మరి వెంకీ కోసం హర్షవర్ధన్ రామేశ్వర్ ఎలాంటి బీజీఎం, మ్యూజిక్ ఆల్బమ్ రెడీ చేశాడనేది చూడాలి. ఈ ప్రాజెక్ట్‌లో రుక్మిణి వసంత్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో మెరువబోతుండగా..మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. త్రివిక్రమ్ మరోవైపు అల్లు అర్జున్‌తో మైథలాజికల్ ఫిల్మ్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. అల్లు అర్జున్ స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబోలో వచ్చే సినిమా పూర్తయిన తర్వాత త్రివిక్రమ్ సినిమా సెట్స్‌పైకి వెళ్లనుందట.

# అనుకోకుండానే వచ్చా.. ఇక్కడే నిలిచా



## : నయనతార

లేడీ సూపర్‌స్టార్ నయనతార సినీ రంగ ప్రవేశం చేసి 22 సంవత్సరాలు పూర్తయింది. ఈ సుదీర్ఘ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఆమె సోషల్ మీడియాలో పంచుకున్న ఒక భావోద్వేగభరితమైన పోస్ట్ ఇప్పుడు వైరల్‌గా మారింది. అభిమానులు, సినీ ప్రముఖుల నుంచి ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

తొలిసారి కెమెరా ముందుకు వచ్చి 22 ఏళ్లు గడిచిందని నయనతార తన పోస్టులో పేర్కొన్నారు. "అనుకోకుండానే ఇండస్ట్రీలోకి అడుగుపెట్టాను. సినిమాలే నా ప్రపంచం అవుతాయని అస్సలు ఊహించలేదు. కానీ ఇక్కడి ప్రతి షాట్, ప్రతి ఫ్రేమ్ నన్ను నిలబెట్టాయి, ధైర్యాన్ని ఇచ్చాయి. నన్ను నేనేంటో తెలుసుకునేలా చేశాయి" అని ఆమె రాసుకొచ్చారు. ఈ ప్రయాణంలో తనకు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ ఆమె కృతజ్ఞతలు తెలిపారు.తెలుగులో 'చంద్రముఖి' సినిమాతో పరిచయమైన నయనతార, అతి తక్కువ కాలంలోనే అగ్ర కథానాయికగా ఎదిగారు. బాలకృష్ణ, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్, ఎన్టీఆర్ వంటి స్టార్ హీరోలతో కలిసి నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు. గతేడాది షారుక్ ఖాన్ సరసన 'జవాన్' సినిమాతో బాలీవుడ్‌లోనూ భారీ విజయాన్ని అందుకుని తన మార్కెట్‌ను పాన్ ఇండియా స్థాయికి విస్తరించుకున్నారు.ప్రస్తుతం నయనతార మెగాస్టార్ చిరంజీవి సరసన ఒక సినిమాలో నటిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ ఫ్యామిలీ, కామెడీ ఎంటర్‌టైనర్‌ను 2026 సంక్రాంతికి విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. ఇటీవల ఈ సినిమా నుంచి విడుదలైన 'మీసాల పిల్లా' పాట సోషల్ మీడియాలో, రీల్స్‌లో ట్రెండింగ్‌లో ఉండటం విశేషం.


# మహేశ్-రాజమౌళి సినిమా టైటిల్...'వారణాసి'?

## 'అవతార్' డైరెక్టర్ చేతుల మీదుగా రివీల్!



సూపర్ స్టార్ మహేశ్ బాబు, స్టార్ డైరెక్టర్ ఎస్ఎస్ రాజమౌళి కాంబినేషన్ లో వస్తున్న పాన్-వరల్డ్ సినిమా గురించి ఒక సెన్సేషనల్ అప్డేట్ బయటకు వచ్చింది. ఇప్పటివరకు అత్యంత రహస్యంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ సినిమా టైటిల్ ను హాలీవుడ్ దిగ్గజ దర్శకుడు జేమ్స్ కామెరూన్ చేతుల మీదుగా ఆవిష్కరించేందుకు రాజమౌళి భారీ ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం.వివరాల్లోకి వెళితే... ప్రముఖ హాలీవుడ్ సినిమా 'అవతార్: ద ఫైర్ అండ్ యాష్' ప్రమోషన్స్ కోసం జేమ్స్ కామెరూన్ నవంబర్ నెలలో భారత్ కు రానున్నారు. ఇదే సరైన సమయమని భావించిన రాజమౌళి, ఆయనతో తన సినిమా టైటిల్ ను అధికారికంగా ప్రకటించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. 'ఆర్ఆర్ఆర్' సినిమాతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న జక్కన్న, ఇప్పుడు తన తర్వాతి సినిమా అప్డేట్ ను కూడా అదే స్థాయిలో ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారు.మరోవైపు ఈ ప్రతిష్ఠాత్మక చిత్రానికి 'వారణాసి' అనే టైటిల్ ను పరిశీలిస్తున్నట్లు జోరుగా ప్రచారం జరుగుతోంది. అంతర్జాతీయ స్థాయిలో తెరకెక్కుతున్న సినిమాకు భారతీయ నగరం పేరు పెట్టడం ఏంటని కొందరు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అయితే, వారణాసి నగరానికి చారిత్రకంగా, ఆధ్యాత్మికంగా ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. కథకు కీలకమైన అంశం కావడంతోనే రాజమౌళి ఈ పేరును ఎంచుకున్నట్లు తెలుస్తోంది.ఈ గ్లోబ్-ట్రాటింగ్ అడ్వెంచర్ సినిమాలో బాలీవుడ్ నుంచి హాలీవుడ్ కు వెళ్లిన స్టార్ హీరోయిన్ ప్రియాంక చోప్రా, పృథ్వీరాజ్ సుకుమారన్ ముఖ్య పాత్రలో నటిస్తున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఆస్కార్ విజేత ఎంఎం కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# ప్రదీప్ రంగనాథన్ డ్యూడ్ ట్రైలర్..




కోలీవుడ్ యువ హీరో ప్రదీప్ రంగనాథన్ నుంచి వస్తున్న మరో ఇంట్రెస్టింగ్ సినిమా డ్యూడ్. కీర్తీశ్వరన్ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాలో ప్రేమలు హీరోయిన్ మమితా బైజు నటించింది. లవ్ టుడే, డ్రాగన్ సినిమాలతో యూత్ ఆడియన్స్ కు బాగా దగ్గరైన ప్రదీప్ రంగనాథన్ తో ప్రేమలుతో యువత మనసులు గెలిచిన మమితా జత కట్టడం ఈ ప్రాజెక్ట్ పై ఇంట్రెస్ట్ ని క్రియేట్ చేసింది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మించిన ఈ డ్యూడ్ సినిమా ట్రైలర్ లేటెస్ట్ గా రిలీజ్ చేశారు. ప్రదీప్ రంగనాథ్, మమితా బైజు జతగా.. ఈ ట్రైలర్ చూస్తే ప్రదీప్ రంగనాథ్ మరో ఇంట్రెస్టింగ్ లవ్ స్టోరీతో వస్తున్నాడని అనిపిస్తుంది. లెఫ్ట్ హ్యాండ్ తో పనిచేసే అతను.. సిగరెట్ తాగడం మానేయాలని తన ప్రేయసి చెప్పడంతో చాక్లెట్ తింటూ అలానే మానేస్తాడు. ఐతే ప్రేయసిని దక్కించుకునే క్రమంలో అతను ఏం చేశాడు అన్నది సినిమా కథ. ఇందులో ప్రేమలు మమితా బైజు తనతో జత కట్టగా సినిమాలో డీజే టిల్లు హీరోయిన్ నేహా శెట్టి కూడా మరో హీరోయిన్ గా నటించినట్టు ఉంది. ట్రైలర్ యూత్ కి కావాల్సినంత స్టఫ్ ఉంది. ఎలాగు ప్రదీప్ చేసిన లవ్ టుడే, డ్రాగన్ సినిమాలు ఆడియన్స్ కు సూపర్ గా కనెక్ట్ అయ్యాయి కాబట్టి ఈ సినిమా కూడా అదే టార్గెట్ తో వస్తుందని చెప్పొచ్చు. ట్రైలర్ అంతా కూడా ప్రదీప్ రంగనాథన్ ఎనర్జీతో అదరగొట్టాడు. లవ్, ఎమోషనల్, సెంటిమెంట్, యాక్షన్ ఇలా అన్ని సమపాళ్లలో సినిమాలో ఉన్నట్టు కనిపిస్తున్నాయి. ఈ సినిమాను ప్రదీప్ తో చేయాలని గట్టిగా ఫిక్స్ అయిన కీర్తీశ్వరన్ అతను ఒప్పుకునే వరకు ట్రై చేశాడు. డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్.. ఫైనల్ గా డ్యూడ్ ట్రైలర్ ఇంప్రెస్ చేసింది. అక్టోబర్ 17న రిలీజ్ అవుతున్న ఈ సినిమా యూత్ ఆడియన్స్ కి ఒక మంచి జోష్ ఇస్తుందని చెప్పొచ్చు. ప్రేమలు సినిమాతో సౌత్ ఆడియన్స్ కి బాగా దగ్గరైన మమితా ఈ డ్యూడ్ తో కూడా అదరగొట్టే ఛాన్స్ ఉన్నట్టే ఉంది. ఐతే సినిమాలో ఆమె రోల్ ని పెద్దగా చూపించలేదు. ప్రదీప్, మమితా ఇద్దరు తమ న్యాచురల్ యాక్టింగ్ తో ఆడియన్స్ ని ఆకట్టుకుంటారనిపిస్తుంది. ట్రైలర్ చూస్తే ప్రదీప్ మరో యూత్ ఫుల్ కంటెంట్ తో వస్తున్నాడని అనిపిస్తుంది. ఈ సినిమాకు సాయి అభ్యంకర్ మ్యూజిక్ కూడా సూపర్ క్రేజ్ తీసుకు రానుంది. ఇప్పటికే సినిమా నుంచి రిలీజైన సాంగ్స్ ఆడియన్స్ కు బాగా నచ్చేశాయి.




# ప్రేమంటే నుంచి దోచావే పాట విడుదల

ప్రియదర్శి హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ప్రేమంటే'. నవనీత్ శ్రీరామ్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో ఆనంది హీరోయిన్‌గా నటిస్తున్నారు. సుమ కనకాల కీలక పాత్ర పోషిస్తున్నారు. తాజాగా ఈ సినిమా నుంచి 'దోచావే నన్నే నువ్విలా..' అనే పాటను విడుదల చేశారు. ఈమెలోడీ పాటకు శ్రీమణి లిరిక్స్ అందించారు.